
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు సమూలముగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :97 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | ఆదివారం 16 ఆగస్టు 2026 | పేజీలు :12 | వేల రూ5 /-


# విధ్వంసం నుంచి వికాసం వైపునకు...

## విద్య, వైద్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత



**హైదరాబాద్, ఆగస్టు 15:**గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది - మిగతా3లో

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి..

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15: రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈరోజు(శనివారం) అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ఎనిమిది దశాబ్దాలైనా ఆశించిన అభివృద్ధి జరగలేదు

**కేటీఆర్**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్లో జాతీయ జెండాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎగురవేసారు. తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భాషలు, సంస్కృతులు వేరైనా, భారతీయత అనే భావన మనందరినీ కలిపి ముందుకు నడిపిస్తోంది. 150 కోట్ల జనాభా కలిగిన దేశం మనది. స్వాతంత్ర్యం సాధించిన తరువాత దేశం బాగుపడాలని ఆనాటి సమరయోధులు ఆశించారు. కానీ, ఎనిమిది దశాబ్దాలైనా వాళ్లు ఆశించిన అభివృద్ధి జరగలేదని అన్నారు.మన దేశంలో రోడ్లు, కరెంట్, నీళ్లు, పాఠశాల సౌకర్యం లేని గ్రామాలు ఇంకా ఉండటం బాధాకరం. సాగునీటి సమస్యతో నేటికీ రైతులు అల్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పాలకులు జాతిపిత మహాత్మా గాంధీ గారిని అవమానిస్తున్నారు. భారతదేశంలో - మిగతా3లో

## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

**: మంత్రి ఉత్తమ్**

**అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన**

**ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ**

**స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు**



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి - మిగతా3లో



## ఏదైనా మనసు పెట్టి చేయండి..

**ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ సూచన**

**ఇంటర్నెట్ డెస్క్:** ఏ పని చేసినా ఎంతో జాగ్రత్తగా, కచ్చితత్వంతో చేయాలని యువ ఇంటర్న్‌లకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద ఇంటర్న్‌షిప్ చేస్తున్న యువతతో న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్ తాజాగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పని పట్ల బాధ్యత, నిబద్ధత, కచ్చితత్వం ఎంత ముఖ్యమో వివరించారు 'మీరు ఏ పని చేస్తున్నా జాగ్రత్తగా చేయండి. దాన్ని అత్యంత కచ్చితంగా చేయడానికి ప్రయత్నించండి. ఎందుకంటే మీరు చేసే చిన్న పొరపాటు తర్వాత మరొక వ్యక్తికి తీవ్ర పరిణామాలను కలిగించవచ్చు' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఒక వాహనంలోని చిన్న భాగాన్ని తయారు చేసే సమయంలో జరిగిన పొరపాటు చివరకు ఆ వాహనాన్ని కొనుగోలు చేసిన వ్యక్తిపై ప్రభావం చూపవచ్చని అన్నారు. అది ప్రాణాలకు - మిగతా3లో

## ఫామ్‌హౌస్‌లో కాదు... అసెంబ్లీలోకి రా...

**కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**

**కేసీఆర్‌కు రేవంత్ అసెంబ్లీ సవాల్**

**రైతుల అంశంపై చర్చకు పిలుపు**

**ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు వద్దన్న సీఎం**

**బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు**

**సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల ప్రారంభం**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని అన్నారు. ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలని అన్నారు. సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించారని రేవంత్ విమర్శించారు. ఇప్పుడు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతుంటే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమంపై నిజమైన చర్చకు సిద్ధమైతే అసెంబ్లీ వేదికగా మాట్లాడుకుందామని సవాల్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని - మిగతా3లో

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది: బండి సంజయ్

**నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్**


**ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న**

**ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ**



తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో - మిగతా3లో

## సప్తధార.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను 'శక్తి సప్తధార'గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త నినాదాన్ని అందించారు. సప్తధార శక్తి పేరుతో ఆయా రంగాలకు, వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటించారు. ముఖ్యంగా యువతరానికి ఇచ్చే ప్రయార్టీని మోదీ పదే పదే హైలైట్ చేశారు. జెన్‌జీ ఉద్యమాల నేపథ్యంలో వారి విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే తన సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే సంకల్పం, దేశ ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సంకల్పం ప్రపంచం భారతదేశాన్ని భిన్నంగా చూసేలా చేసిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.ఈ రోజు భారత్ ఒక గొప్ప కలను కంటోంది. కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని పూర్తి సంకల్పంతో కలలు కంటోంది. ఆ కల ఏమిటంటే, 2047లో భారతదేశం తన స్వాతంత్ర్యానికి 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు, మనం కచ్చితంగా 'అభివృద్ధి చెందిన భారత్‌ను ' నిర్మించి, దానిని సాకారం చేస్తాం.140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలని సంకల్పించినప్పుడు, అది యావత్ ప్రపంచం ముందు భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలుస్తుందని, భారత్‌పై ప్రపంచ దృక్పథాన్ని మార్చుకునేలా చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.భారత్ కలలు, సంకల్పం గొప్పగా ఉండాలని, ఎందుకంటే గొప్ప లక్ష్యాలు దేశ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహాయపడతాయని ప్రధాని మోదీ అన్నారు. "మన కలలు, సంకల్పం గొప్పగా ఉండాలి, ఎందుకంటే అవి మన సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహాయపడతాయి" అని ఆయన అన్నారు. 12 ఏళ్లలో దేశంలో జరిగిన మార్పులను, వివిధ రంగాల్లో పెరిగిన ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కాలంలో రక్షణ రంగ ఉత్పత్తి దాదాపు - మిగతా3లో

# సంపాదకీయం

## చైనా, పాకిస్తాన్, అమెరికా కు
# ఇచ్చి పడేసిన మోడీ

ఢిల్లీలోని ఎర్రకోట.. 150 సంవత్సరాల వందేమాతర గీతం.. వేలాదిమంది యువకులు.. విశిష్ట అతిథులు.. సర్వసత్తాక సైన్యం.. ఇందరి మధ్యలో నరేంద్ర మోడీ.. దగదగ మెరిసిపోతున్న ఎర్రకోట మీద.. మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఒక ముక్కలో చెప్పాలంటే ఇటీవల కాలంలో నరేంద్ర మోడీ ఇంత ఉద్వేగంగా ఎన్నడు మాట్లాడలేదు. దాదాపు ఆయన ప్రసంగం గంట పాటు సాగింది.. స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడుతూ.. దేశం సాగించిన అభివృద్ధిని చెబుతూ.. సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరిస్తూ.. ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఏ కరువు పెడుతూ.. దూసుకు వస్తున్న వ్యతిరేక శక్తుల గురించి హెచ్చరికలు చేస్తూ.. సాగిపోయింది నరేంద్ర మోడీ ప్రసంగం. అప్పట్లో అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం రోజున నరేంద్ర మోడీ ఏ విధంగానైతే మాట్లాడారో.. స్వాతంత్ర వేడుకల సందర్భంగా అదే స్థాయిలో తన ప్రసంగాన్ని చేశారు ప్రధాని. భారతదేశానికి పక్కలో బల్లెం లాగా చైనా.. అమెరికా తయారయ్యాయి. భారత్ తన తయారీ రంగాన్ని విస్తృతం చేస్తున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలు ఇబ్బంది పెడుతున్నాయి. దేశంలో అంతర్గత కలహాలను సృష్టించడానికి కుట్రలు చేస్తున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన నీట్ ఉద్యమం దీనికి ఒక బలమైన ఉదాహరణ. దీని లోతుల్లోకి వెళ్లిన కేంద్ర దర్యాప్తు బృందాలు.. ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు చేశాయి. అప్పటినుంచి నరేంద్ర మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో వీడియోలు చేయడం మొదలుపెట్టారు. జనరేషన్ జెడ్ ను ఆకట్టుకోవడం ప్రారంభించారు. అక్కడితోనే ఆగిపోలేదు.. స్వాతంత్ర్య వేడుకలలో జనరేషన్ జెడ్ కి సింహభాగం కేటాయించారు నరేంద్ర మోడీఎర్రకోట మీద నుంచి ఏకకాలంలో నరేంద్ర మోడీ చైనాకు.. పాకిస్తాన్ కు.. అమెరికాకు గట్టిగా హెచ్చరికలు పంపించారు.. 20047 నాటికి వికసిత్ భారత సాధ్యమవుతుందని ప్రకటించారు. భవిష్యత్తు కాలంలో పూర్తిస్థాయిలో సెమీ కండక్టర్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని ఎదిగే విధంగా చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్గా భారత్ ఉందని.. అది మన దేశానికి అత్యంత గర్వకారణం అని నరేంద్ర మోడీ ప్రకటించారు. అందువల్లే ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోందని అన్నారు. తయారీ రంగాన్ని బలోపేతం చేసిన నేపథ్యంలో భారతదేశం ఇకపై ఏ దేశాల మీద ఆధారపడకూడదని.. ఆధారపడే అవకాశం లేదని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.ఎందరో వీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని.. ప్రతి హృదయం జాతీయ గేయం ఆలపించడంతో మారుమోగుతోందని.. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందని.. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు వెళుతుందని.. మన సంకల్పం.. మన కలలు సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేశామని.. భారతదేశం దాన్ని కచ్చితంగా అందుకుంటుందని నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని శక్తులు భారతదేశన్ని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయని.. అయినప్పటికీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగుతామని నరేంద్ర మోడీ ప్రకటించారు.దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. "ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ ఫైవ్' (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు" అని మోదీ ఉద్ఘాటించారు.భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. "మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. మరో వైపు భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక చారిత్రక, అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై జరిగిన అధికారిక వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో, ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించగా, ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతం 'జన గణ మన'ను ఆలపించారు. ఈ ఏడాది జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి కావడం ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యాన్ని చేకూర్చింది.

# వరుసగా 13వ సారి జెండా ఎగరేసిన మోడీ...

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:**భారతదేశ 80వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎర్రకోట బురుజుల నుంచి వరుసగా 13వ సారి జాతినుద్దేశించి ప్రసంగించి, అత్యధికసార్లు ప్రసంగించిన కాంగ్రెసేతర ప్రధానిగా ఒక కొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి ఏటా ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సంప్రదాయాన్ని మోదీ కొనసాగిస్తున్నారు. కార్యక్రమం ఖరారైన షెడ్యూల్ ప్రకారం, ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్న వెంటనే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం సైన్యం 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించింది. హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించడం ఈ వేడుకల్లో భాగంగా ఉంటుంది. ఆ తర్వాత



ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు దేశ ప్రగతి, సాధించిన విజయాలు, భవిష్యత్ దార్శనికతను తన ప్రసంగంలో వివరించారు.స్వాతంత్ర్య వేడుకలకు ఒక ప్రత్యేకత ఉంది. జాతీయ గేయం 'వందేమాతరం'కు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకల్లో దీనికి ప్రముఖ స్థానం కల్పించారు. స్వాతంత్ర్య వేడుకల చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై 'వందేమాతరం' సామూహిక గానం జరగనుంది. ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు కలిసి ఈ గేయాన్ని ఆలపించారు. 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణంలో యువత శక్తి, ఆకాంక్షలు, భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తూ 'యువశక్తి'కి కూడా ఈసారి వేడుకల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. చారిత్రక వారసత్వానికి, భవిష్యత్ లక్ష్యాలకు వారధిగా ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించారు

# జెండా, అజెండా భారత్...

**విజయవాడ, ఆగస్టు 15:**ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ పోస్ట్ చేశారు. దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ఇచ్చే నిజమైన నివాళి అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు."ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. దేశం నాకు ఏం చేసిందని కాకుండా, దేశానికి నేను ఏం చేయగలనని ప్రతి ఒక్కరూ 'అనే నేను..' సంకల్పంతో ఆలోచించాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ జెండా, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' సాధించాలన్న లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని చంద్రబాబు కోరారు. 0వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు. "ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమే. అందుకు 'అనే నేను...' సంకల్పంతో దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలి. మన చేతిలో జాతీయ జెండా ఉండాలి... మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలి. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలి. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దాం." అని పిలుపునిచ్చారు. మన స్వాతంత్ర్య సమరయోధుల, దార్శనిక నాయకుల నుంచి శాశ్వతమైన స్ఫూర్తిని పొంది, వారి స్ఫూర్తిని దేశ నిర్మాణ కార్యంలో ముందుకు తీసుకువెళ్దాం. మన యువత స్పష్టమైన లక్ష్యంతో, నైతిక ధైర్యంతో నాయకత్వం వహించాలి. రాజకీయ విభజనలకు, సామాజిక విభేదాలకు అతీతంగా ఎదగాలి. ప్రతి పల్లెటూరు, పట్టణం, నగరంలోని ప్రతి పౌరుడు, రాబోయే తరాల కోసం బలమైన, సుసంపన్నమైన, స్వయం సమృద్ధిగల, నిజమైన వికసిత భారత్‌ను నిర్మించడానికి చిత్తశుద్ధితో తమ వంతు కృషి చేయాలి." అని రాసుకొచ్చారు. ఇది మన సమిష్టి ధర్మం అని, ఇది మన ఉమ్మడి గమ్యం అని పేర్కొన్నారు. ."100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు, వికాసం నుంచి వైభవం వైపు సాగాలి. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకోవడానికి ఐక్యంగా అడుగులు వేద్దాం" అని ఆయన తెలిపారు. తన సందేశాన్ని 'జై తెలుగుతల్లి! జై హింద్!' నినాదాలతో ముగించారు

**పవిత్ర బాధ్యతగా భావించాలి: పవన్**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, తమ ధైర్యం, త్యాగం, దేశభక్తితో మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛను సాధించిన స్వాతంత్ర్య సమరయోధులకు హృదయపూర్వక నివాళులు అర్పించారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. "మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ తేలికగా తీసుకోవలసిన బహుమతి కాదని, అది మన జాతీయ ఐక్యత, ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి చేపట్టిన ఒక పవిత్ర బాధ్యత అని వారి జీవితాలు మనకు శాశ్వత స్ఫూర్తిగా



నిలుస్తాయి.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గడిచిన దశాబ్దాల్లో, దేశం నిశ్శబ్దమైన సంకల్పంతో, అద్భుతమైన ఆశయంతో ఎదిగింది. ప్రపంచ అంతరిక్ష శక్తిగా ఆవిర్భవించడం, చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో చారిత్రాత్మక ల్యాండింగ్ అవ్వడం నుంచి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం, యూపీఐ ద్వారా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను సృష్టించడం, మన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం, ప్రపంచ వేదికపై ఒక ప్రధాన ఆర్థిక శక్తిగా స్థిరపడటం వరకు – ఈ విజయాలు భారత ప్రజల ప్రతిభకు, అకుంఠిత స్ఫూర్తికి సజీవ నిదర్శనం.విభజనతో దెబ్బతిన్న దేశాన్ని వారసత్వంగా పొంది, ఐక్యత, పునర్నిర్మాణం, ప్రగతి అనే ఉన్నత మార్గాన్ని ఎంచుకున్న ఆ మహనీయ రాజనీతిజ్ఞులకు, జాతినిర్మాతలకు నేను ప్రగాఢ గౌరవంతో నమస్కరిస్తున్నాను. వారి దార్శనికత, ధైర్యసాహసాలతో, నేడు మనం గర్వంగా నివసిస్తున్న ఈ భారత్‌కు వారు పునాదులు వేశారు.

# గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 15:**2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు–2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ



సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్–1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# గుట్కా నిషేధంపై కర్ణాటక యూటర్న్...

**బెంగళూరు, ఆగస్టు 15:**ర్ణాటకలో గుట్కా నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేసిన కొద్ది రోజులకే ప్రభుత్వం వెనక్కి తగ్గేందుకు సిద్ధమైంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని వక్క (అడక) రైతులు తీవ్రంగా నష్టపోతారని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. గుట్కా నిషేధ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై తీవ్ర చర్చ జరిగినట్లు సమాచారం. ఇంతటి కీలకమైన నిర్ణయం తన దృష్టికి రాకుండా ఎలా జారీ చేశారని సీఎం అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఆరోగ్యశాఖ కార్యదర్శిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్వులు జారీ చేసే ముందు తనతో ఎందుకు చర్చించలేదని నిలదీశారు. రాష్ట్రంలోని ఏడెనిమిది జిల్లాల్లో రైతులు పూర్తిగా వక్క సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.అంతకుముందు కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి గుట్కా నిషేధం వల్ల వక్క రైతులకు జరిగే నష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం గురించి తనకు తెలియదని, సమస్యను పరిష్కరిస్తానని సీఎం వారికి హామీ ఇచ్చారు. తమతో సంప్రదించకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరిణామంపై మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ బసవరాజ్ బొమ్మై స్పందిస్తూ.. ప్రజారోగ్యం, రైతుల ప్రయోజనాల మధ్య ప్రభుత్వం సమతుల్యం పాటించాలని సూచించారు. "ఆరోగ్యం ముఖ్యమే, కానీ వక్క రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఒకప్పుడు మల్నాడు ప్రాంతానికే పరిమితమైన వక్క సాగు, ఇప్పుడు రాష్ట్రంలోని చాలా జిల్లాలకు విస్తరించింది. రైతులు ఐదేళ్ల పాటు పెట్టుబడి పెట్టి పంట కోసం ఎదురుచూస్తారు. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు వారిని తీవ్రంగా దెబ్బతీస్తాయి. ఒకవేళ నిషేధం అమలు చేయాలనుకుంటే రైతులకు నష్టపరిహారం అందించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.వక్క రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే, ముఖ్యంగా మల్నాడు ప్రాంతంలో తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని జేడీఎస్ ఎమ్మెల్యే ఎ. మంజు హెచ్చరించారు. "రైతుల ఆందోళనలకు మేం మద్దతిస్తాం. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని ఆయన కోరారు. మరోవైపు, గుట్కా నిషేధం వార్తలతో వినియోగదారులు ఆందోళనకు గురై, పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. కొందరైతే బస్తాల్లో గుట్కా ప్యాకెట్లను తీసుకెళుతున్న దృశ్యాలు కనిపించాయి. ఈ




వివాదం నేపథ్యంలో, ఉన్నతస్థాయి సమావేశం అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది

# రేవంతక్ కు బ్రదర్స్ సెగ...

## సైలెంట్ మోడ్ లో పార్టీ లీడర్స్

**హైదరాబాద్, ఆగస్టు 15:**తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నియమితులైన నాటి నుంచి భారత రాష్ట్రపతి ఎదురు దాడి చేస్తూనే ఉంది. రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకొని విమర్శలు.. ఆరోపణలు.. సొంత మీడియాలో కథనాలు.. ఇవన్నీ గులాబీ పార్టీకి పరిపాటిగా మారిపోయాయి. చివరికి రేవంత్ సోదరుల విషయంలో కూడా గులాబీ పార్టీ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. రేవంత్ సోదరులను లక్ష్యంగా చేసుకొని గులాబీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.రేవంత్ సోదరుల మీద గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఆ పార్టీ సీనియర్ నాయకుడు హరీష్ రావు పక్క వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. రేవంత్ సోదరులు తిరుపతిరెడ్డి.. కొండల్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారని.. ప్రభుత్వం వారికి ఆయాచితంగా భూములు కేటాయిస్తోందని.. వందల కోట్ల విలువైన భూములు అతి తక్కువ ధరకే వారిద్దరికీ లభిస్తున్నాయని కేటీఆర్.. హరీష్ రావు ఆరోపిస్తున్నారు.కొండల్ రెడ్డి వ్యాపారం చేస్తుంటారు. తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గం సంబంధించిన వ్యవహారాలు చూస్తూ ఉంటారు.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం టెస్స రాక్ట్ అనే కంపెనీకి భూములు కేటాయించింది. అత్యంత విలువైన భూములను ఏ కంపెనీకి ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిందని.. ఈ కంపెనీ కొండల్ రెడ్డికి జేబు సంస్థ అని గులాబీ పార్టీ ఆరోపణలు చేస్తుంది. రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి అధికారాన్ని ఉపయోగించి.. తన సోదరుడికి భారీగా భూములు కేటాయించారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే



ఇలాంటి కుంభకోణాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని గులాబీ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.వాస్తవానికి ఇటువంటి ఆరోపణలను తిట్టుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉంటుంది. ఈ వివాదం మీద కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సీనియర్ నాయకులు.. మంత్రులు పెద్దగా స్పందించడం లేదు.. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే ఈ వ్యవహారం మీద మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని కాస్తలో కాస్త రక్షించే పని చేస్తున్నారు.. భూముల కేటాయింపు.. పారిశ్రామిక విధానం.. చట్టబద్ధమైన నిబంధనలు.. ఇలా అన్ని పాటించి కేటాయింపులు జరిపినట్టు ఆయన వివరిస్తున్నారు. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి నిబంధనలు అయితే పాటించారో.. వాటి ఆధారంగానే భూములు కేటాయించామని.. ఇందులో ఎటువంటి మోసం లేదని ఆయన క్లారిటీ ఇస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం భూములు ఇచ్చినప్పుడు వాటిని పారిశ్రామిక అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలి. కర్మా గారాల నిర్మాణం మాత్రమే అందులో చేపట్టాలి. అలా కాకుండా అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఊరుకోకూడదు. కానీ ఈ విషయాన్ని బలంగా తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విఫలమవుతున్నారు.. ఆ భూముల్లో కుంభకోణానికి పాల్పడే ఆస్కారం లేదనే విషయాన్ని బయటకు చెప్పడంలో అధికార పార్టీ నేతలు విఫలమవుతున్నారు.గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నట్టుగా ఆ కంపెనీకి.. కొండల్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని చెప్పడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమవుతున్నారు. ఇదే నేపథ్యంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రెచ్చిపోతుంది. కొండ రెడ్డి పేరును పదేపదే ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తోంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కేవలం కొన్ని విషయాల గురించి మాత్రమే మాట్లాడుతోంది. అసలు ఈ కంపెనీ వెనుక కొండల్ రెడ్డి లేడు అనే విషయం మీద క్లారిటీ ఇవ్వలేకపోతోంది. మొత్తంగా ఈ వ్యవహారం ద్వారా గులాబీ పార్టీ గట్టిగానే పొలిటికల్ మైలేజ్ సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రి మీద నెగిటివిటీని స్ప్రెడ్ చేయడం.. రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతిమయమైన కుటుంబం అని ప్రజల్లోకి తీసుకెళ్లడం.. రకరకాల డాక్యుమెంట్లను ప్రజల ముందు పెట్టడం వంటి వాటి ద్వారా గులాబీ పార్టీ లబ్ధి పొందుతోంది. అయితే ఇటువంటి వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమని చాలామంది నమ్ముతున్నారు. దీర్ఘకాలంలో ఇటువంటి సంఘటనలు ప్రభుత్వానికి చెడ్డ పేరు మాత్రమే కాదు.. అవసరమైతే అధికారానికి దూరంగా కూడా ఉంచుతాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకోకపోతే ఇక అంతే సంగతులు.

# రేవంత్ ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యే..!

**హైదరాబాద్, ఆగస్టు 15:**రాజకీయాలలో గతంలో ఈ స్థాయిలో సంచలన పరిణామాలు జరిగేవి కావు. కానీ ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకొని గులాబీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా రేవంత్ నాయకత్వాన్ని తప్పుపడుతున్నారు. ఇక ఒక ఎమ్మెల్యే అయితే మరింత ముందడుగు వేసి రేవంత్ ముందే.. అనకూడని మాట అనేశాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. తొందరపాటు వల్ల జరిగిందా అనే విషయాన్ని పక్కన పెడితే.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. ఒకసారిగా సీఎం కేసీఆర్ అని సంబోధించారు. దీంతో అక్కడ వాతావరణం మారిపోయింది. ఆ తర్వాత తన తప్పు తెలుసుకుని దానం నాగేందర్ సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను గులాబీ పార్టీ నేతలు విస్తృతంగా సర్క్యులేట్ చేస్తున్నారు. గతంలో కూడా రేవంత్ రెడ్డిని ఓ కార్యక్రమానికి నిర్వాహకులు ఆహ్వానించారు. ఆ సమయంలో వేదిక ముందు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అనబోయి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్ కూడా ఓ కార్యక్రమంలో సీఎం పేరును తప్పుగా పలికారు. ఇలా అనేక సందర్భాలలో రేవంత్ రెడ్డి పేరును నిర్వాహకులు మర్చిపోయారు. చివరికి కాంగ్రెస్ నాయకులు కూడా రేవంత్ రెడ్డి పేరుకు బదులుగా కేసీఆర్ పేరు పలికారు. దీంతో ఇది గులాబీ పార్టీ నేతలకు ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి పేరు సీఎంగా ఎవరూ గుర్తుంచుకోవడంలేదని.. కెసిఆర్ తెలంగాణ ప్రజల్లో.. తెలంగాణ నాయకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గులాబీ పార్టీ నేతలు కవరింగ్ ఇచ్చుకోవడం



మొదలుపెట్టారు.ఏదైనా సభ జరిగినప్పుడు.. సమావేశం నిర్వహిస్తున్నప్పుడు నిర్వాహకుల్లో ఒక రకమైన ఒత్తిడి ఉంటుంది. వారిలో తెలియని ఉద్వేగం ఉంటుంది. అప్పుడు వారు మాట్లాడుతున్నప్పుడు తప్పులు దొర్లుతుంటాయి. కాకపోతే నేటి సోషల్ మీడియా కాలంలో ఇటువంటి వాటికే ఆదరణ ఉంటుంది కాబట్టి.. పైగా ప్రత్యర్థి పార్టీలు ఎప్పుడు తప్పు జరుగుతుందా అని ఎదురుచూస్తాయి కాబట్టి.. ఇటువంటి వ్యవహారాలు మీడియాలో విస్తృతంగా సర్క్యులేట్ అవుతుంటాయి. ఇటువంటి వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి ప్రత్యేకంగా ఒక బ్యాచ్ ఉంటుందని విషయాన్ని ప్రముఖంగా చెప్పాల్సిన అవసరం లేదు.. అయితే ఇక్కడ దాన నాగేందర్ రేవంత్ పేరు మర్చిపోయినంత మాత్రాన.. కెసిఆర్ పేరు ప్రస్తావించినతమాత్రాన. రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కాలేరు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వలేరు. ఈ విషయం తెలిసినప్పటికీ.. కొంతమందికి ప్రచార పిచ్చి ఉంటుంది.. వ్యక్తి పూజ ఉంటుంది కాబట్టి.. హడావిడి చేస్తుంటారు. అంతే అంతకుమించి ఏమీ లేదు.

# 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది: బండి సంజయ్

- మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపునకు...

- మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళు తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ముఖ్యంగా కృష్ణా-గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేస్తామని నీరందిస్తామన్నారు.వ్యవసాయాన్ని పండుగలా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి, అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, దీని వల్ల 25 లక్షల రైతు కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. 36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. సన్నవడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్టు వెల్లడించారు.



వరి సాగులో పంజాబ్‌ను దాటేసి తెలంగాణ నంబర్ 1 స్థానానికి చేరుకుందని సీఎం గర్వంగా ప్రకటించారు. విద్య, వైద్యం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశాలని సీఎం తెలిపారు. విద్యా సూచీలో గతంలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు 18వ స్థానానికి చేరుకుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఒక అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామన్నారు. ఏటా 24000కోట్ల ముందస్తుగా విద్యార్థులకు బ్యాంకు ఖాతాల్లో వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీ కోసం వెయ్యి కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ఉక్కు సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నామన్నారు. కల్యాణ్ లక్ష్మి కింద 4790 కోట్లు అందజేశామని తెలిపారు. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు, పెట్రోల్ బంకులకు యజమానులుగా చేస్తున్నట్టు వెల్లడించారు. 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, రెండో విడత పంపిణీ ట్టి నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. రెండు విడతల్లో 5.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటికి ఐదు లక్షల ఇస్తున్నట్టు చెప్పారు. కొత్తగా 2.50 లక్ష మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టడం ద్వారా సామాజిక న్యాయానికి బాటలు వేసినట్టు తెలిపారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలే పరిమితం కాకుండా పెట్టుబడులు ఆకర్షణలోనూ రికార్డులు సృష్టిస్తోందని సీఎం వివరించారు. టీఎస్ ఐపాస్ ద్వారా 1.95 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 78 వేల ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. అమెజాన్ సంస్థ తెలంగాణలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోందని, హైదరాబాద్‌లో 355కుపైగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు పని చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసిన అక్రమాలు జరగకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామన్నారు. 32 నెలల ప్రజా పాలన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 32 నెలల కాలంలోనే తెలంగాణ పురోగతి స్పష్టంగా కనిపిస్తోందని సీఎం అన్నారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం తెలంగాణ తలసరి ఆదాయం దేశం తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికంగా ఉండటమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వృద్ధ తల్లిదండ్రుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ తెలిపారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- మొదటి పేజీ తరువాయి

సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# సప్తధార.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్

- మొదటి పేజీ తరువాయి

నాలుగు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ దాదాపు ఏడు రెట్లు, ఆధునిక రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల తయారీ 33 రెట్లు పెరిగాయని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య, అలాగే పేటెంట్ల సంఖ్య కూడా దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ప్రధానమంత్రి ప్రకారం, డిజిటల్ లావాదేవీలు దాదాపు 100 రెట్లు పెరిగాయి.25 కోట్ల మంది పౌరులు పేదరికాన్ని అధిగమించి దాని నుంచి బయటపడ్డారు. ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ 5' (అతి బలహీనమైన ఐదు దేశాలు)లో ఒకటిగా పరిగణించేవారు. నేడు, మనం ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. 2014 నాటికి, ప్రపంచం మనల్ని 'ఫ్రాజైల్ 5' జాబితాలో బంధించింది. గత 12 సంవత్సరాలుగా, మనం వేగంగా పురోగమిస్తున్నాం.ఇరాన్-అమెరికా ఉద్రిక్తతను ప్రస్తావిస్తూ, ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి తాము సన్నాహాలు చేశామని, అవి ఫలించాయని అన్నారు. ఇంధన భద్రత ప్రస్తుత అవసరమని ప్రధాని మోదీ అన్నారు. "ఇంధనం లేకుండా ఈ నూతన ప్రపంచంలో ముందుకు సాగడం కష్టంగా మారింది. మనకు భారీ మొత్తంలో ఇంధనం అవసరం. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను లక్ష్యంగా నిర్దేశించుకున్నాం."పెట్రోల్, డీజిల్, ఎరువులను ఆయుధాలుగా వాడుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. చమురు, గ్యాస్ పేరిట ప్రజలను భయపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మనం ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్నామని ప్రధాని మోదీ అన్నారు. కరోనావైరస్ కారణంగా అన్ని వ్యవస్థలు కుప్పకూలాయి. ఉక్రెయిన్ నుంచి పశ్చిమ ఆసియా వరకు... ప్రతిచోటా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. కానీ భారత్ సన్నాహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. మనం మన బలాలపై నిలబడి ముందుకు సాగుతున్నాం. ఎర్రకోట ప్రాంగణం నుంచి ప్రధాని మోదీ, జెన్ జెడ్, జెన్ ఆల్ఫా తరాలకు ఒక ముఖ్యమైన కానుకను ప్రకటించారు. ఏడాదిలోగా కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను కూడా ఆయన ప్రకటించారు. "అభివృద్ధి చెందిన దేశంగా భారత్ సాగించే ప్రయాణంలో యువత పోషించాల్సిన పాత్ర చాలా పెద్దది. ఈ రోజు, ఎర్రకోట ప్రాంగణం నుంచి నేను దేశ యువతకు ఒక ప్రకటన చేయాలనుకుంటున్నాను. రాబోయే సంవత్సరంలో 10 మిలియన్ల యువతకు ఏఐ నైపుణ్యాల శిక్షణను అందించాలని సంకల్పించాము, తద్వారా మన దేశ యువత ఏఐ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు," అని ఆయన అన్నారు.

# ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా..

- మొదటి పేజీ తరువాయి

రేవంత్ అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాంటివని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు వస్తాయని గతంలో బీఆర్ఎస్ ప్రచారం చేసిందని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని రేవంత్ చెప్పారు. రైతు భరోసా పథకం కింద 32 నెలల్లో రూ.36 వేల కోట్లు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం దేశంలో తక్కువ అప్పులు ఉన్న రైతులు తెలంగాణలోనే ఉన్నారని అన్నారు. బీజేపీ నేతలు ఆ నివేదికలు చదివితే నిజాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు.స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం ప్లాస్టిక్ కార్డులు కావని, పేదల ఆత్మగౌరవానికి గుర్తని రేవంత్ చెప్పారు. ఆకలి తీర్చే భరోసానే ఈ కార్డుల ఉద్దేశమని అన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.

# ఎనిమిది దశాబ్దాలైనా ఆశించిన అభివృద్ధి జరగలేదు

- మొదటి పేజీ తరువాయి

ప్రతి ఎకరానికి సాగునీళ్లు అందాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశంలో 70 వేల టీఎంసీల నీళ్లు అందుబాటులో ఉన్నా వాటిని వాడుకోవడంలో పాలకులు విఫలమయ్యారు.40 ఏళ్లలో చైనా ఎక్కడి నుంచి ఎక్కడికి ఎదిగిందో మన కళ్లముందే ఉంది. మనకు చైనా కన్నా ఎక్కువ వనరులు ఉన్నాయి. కానీ.. పరిపాలించే వారికి దేశం గూర్చి అవగాహన లేకపోవడం వల్లే ఈ సమస్య. మన కంటే బలహీనంగా ఉన్న దేశాలతో పోల్చి మభ్యపెడుతున్నారు. మనం శ్రీలంక కంటే గొప్పగా లేము. దేశం బాగుపడాలంటే మన ఇంటి నుంచే పని ప్రారంభం కావాలి. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రి అయ్యాడు. ఆయనకు తెలంగాణ అభివృద్ధిపై ఏం ఆలోచన ఉంటుంది.. ఆయన ఏనాడూ జై తెలంగాణ అనలేదు. కల్యాణలక్ష్మిపై కౌంటర్ దాఖలు చేసే టైమ్ కూడా ఈ ప్రభుత్వానికి లేదా? కాంగ్రెస్ 60 ఏళ్ల కాలంలో కరెంట్ లేదు.. కేసీఆర్ గారు రాగానే 24 గంటల విద్యుత్ ఇచ్చారు. ఇవాళ పల్లె నుంచి పట్నం దాకా ప్రజలంతా కేసీఆర్ గారి పాలనను గుర్తుచేసుకుంటున్నారు. హైదరాబాద్ మహానగరంలో మళ్లీ కరెంట్ కూడా ఉండటం లేదు. కేంద్రం డబుల్ ఇంజన్ సర్కార్ అంటోంది. బీఆర్ఎస్ పాలనలో.. తెలంగాణ సింగిల్ ఇంజన్ అన్నింటికన్నా వేగంగా దూసుకుపోయింది. 18 గంటలు పని చేస్తున్నామని రేవంత్ అంటున్నాడు. వాళ్ల అనుముల అన్నదమ్ములను అదానీ స్థాయికి తీసుకుపోవడానికా? తెలివి లేని వాళ్లు తెలంగాణ దివాళా తీసింది అంటున్నారు. త్వరలో జిల్లాల్లో పార్టీ యాక్టివిటీ పెంచుదాం... ప్రతి రోజు కార్యక్రమాలు చేద్దాం.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుందాం.. ఒకనాడు టీఆర్ఎస్ కార్యాలయానికి భవనాలు అద్దెకు ఇవ్వడానికి భయపడ్డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇచ్చిన జలదృశ్యం నుంచే మన పార్టీ ప్రస్థానం మొదలైంది. మన పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ కట్టి సరిగ్గా 20 ఏళ్లు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు నిరంతరం స్ఫూర్తినివ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారి ఆలోచన మేరకు ఈ అద్భుత నిర్మాణం జరిగింది. ఈ భవనం... తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక. ఈ భవన నిర్మాణంలో శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పట్టాలెక్కుతుంది. జాతి నిర్మాణానికి మనమంతా పునరంకితమవుదామని అన్నారు.

# ఏదైనా మనసు పెట్టి చేయండి..

- మొదటి పేజీ తరువాయి

ప్రమాదం కలిగించవచ్చని, లేదా మరమ్మతుల కోసం వినియోగదారుడు నిరంతరం డబ్బు ఖర్చు చేయాల్సి రావచ్చని వివరించారు బ్యాంకింగ్ రంగంలో పొరపాటున రూ.1,000 బదులు రూ.1 లక్ష బదిలీ చేస్తే ఆ నష్టాన్ని ఎవరు భరిస్తారని ఆమె ప్రశ్నించారు అదేవిధంగా డిజిటల్ సమాచారాన్ని నిర్వహించే సమయంలో ఒక వ్యక్తి పేరు, ఖాతా లేదా ఇతర వివరాల్లో చిన్న తప్పు జరిగినా ఆ వ్యక్తికి కొత్త సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. బాధ్యతలు నిర్వర్తించే సమయంలో తమ పని వల్ల ప్రయోజనం పొందే వినియోగదారుడిని దృష్టిలో ఉంచుకోవాలని నిర్మలా సీతారామన్ సూచించారు.

వార్తాతరంగాలు

ఆదివారం 16 ఆగస్టు 2026

# వందేమాతరం ఆపాలన్న సోనియా:బీజేపీ ఫైర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:**కాంగ్రెస్ ఆఫీసులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వందేమాతరం చుట్టూ కొత్త వివాదం మొదలైంది. పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే చేసిన సైగలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఇద్దరూ చేతులతో కొన్ని సంకేతాలు చేశారు. సోనియా అక్కడి నిర్వాహకులపై ఏదో విషయంలో అసహనం వ్యక్తం చేసినట్లుగా వీడియోలో కనిపించింది. గేయాన్ని ఆపాలని సూచించినట్లుగా ఆ సైగలు కనిపించాయని అధికార పక్షం ఆరోపిస్తోంది.ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే సహా పలువురు నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో సోనియా, ఖర్గే పక్కనున్న వారివైపు చేతులతో సంకేతాలు చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలు గేయాన్ని ఆపాలని చెప్పారా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కాంగ్రెస్ నాయకత్వం జాతీయ గీతాన్ని గౌరవించడం లేదంటూ బీజేపీ సహా పలువురు విమర్శలు చేశారు.ఈ వివాదంపై కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌ను మీడియా ప్రశ్నించింది. ఇందులో ఎలాంటి వివాదం లేదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వైఖరిని పార్టీ అధిష్ఠానం లేదా జైరాం రమేశ్ వివరిస్తారని తెలిపారు. అయితే వీడియోలో కనిపించిన సైగలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు పూర్తి వివరణ రాలేదు.వందేమాతరం విషయంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొంతకాలంగా మాటల యుద్ధం సాగుతోంది. వందేమాతరం పూర్తి రూపాన్ని కాంగ్రెస్ గతంలో కుదించిందంటూ ప్రధాని మోదీ విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో తాజాగా జరిగిన ఘటన బీజేపీకి మరో రాజకీయ అస్త్రంగా మారింది.కేరళలోనూ వందేమాతరం అంశం చర్చయానీయాంశమైంది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల్లో జనగణమనకు ప్రాధాన్యం ఇచ్చి వందేమాతరం ప్రస్తావన చేయకపోవడంపై బీజేపీ విమర్శలు చేసింది. మరోవైపు ఢిల్లీలో ప్రధాని మోదీ పాల్గొన్న స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జనగణమనకు ముందు వందేమాతరం ఆలపించారు

# రాజ్ గోపాల్ రెడ్డికి కేటీఆర్ సపోర్ట్...



**హైదరాబాద్, ఆగస్టు 15:**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు.రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు
## నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత

**చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరన్న కవిత**

**బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య**

**ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు**



ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరని ఆమె అన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీషర్లు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా వైఖరి మాత్రం ఇంకా ఇక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మన మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్‌సెట్‌ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

## హగ్స్ పై బీజేపీ కౌంటర్ ఎటాక్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:**ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ నేతలను ఆలింగనం చేసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు రాజకీయంగా కొత్త వివాదానికి దారితీశాయి. దీనికి ప్రతిగా బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు సంబంధించిన కొన్ని పాత చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది.ఇటీవల జరిగిన ఒక పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ, తోటి నేత సందీప్ దీక్షిత్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విదేశీ నేతలను కౌగిలించుకోవడమే విదేశాంగ విధానం అనే ఆలోచన ప్రధాని మోదీకి ఎలా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. దీనిపై సందీప్ దీక్షిత్ చమత్కరిస్తూ, "నన్ను ఇటలీ ప్రధాని మెలోనీ అనుకున్నారా?" అని అడగ్గా, "ఆ స్థాయికి ఇంకా రాలేదు" అని రాహుల్ గాంధీ బదులిచ్చారు.ఈ వ్యాఖ్యల అనంతరం బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే, నెహ్రూ తన సోదరి విజయలక్ష్మి పండిట్, మేనకోడలు నయనతార సెహగల్, అమెరికా మాజీ ప్రథమ మహిళ జాక్వెలిన్ కెన్నెడీలతో కలిసి ఉన్న కొన్ని ఫొటోలను పోస్ట్ చేశారు.

# తెలంగాణలో 'ఫోటో వార్'..
# 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్!




**హైదరాబాద్, ఆగస్టు 15:**తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం ఇప్పుడు సోషల్ మీడియాలో "ఫోటో వార్" రూపం తీసుకుంది. 'ఎక్స్' వేదికగా ఇరు పార్టీల అధికారిక ఖాతాల నుంచే ఎడిట్ చేసిన ఫొటోలతో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో దాడి చేసుకుంటుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ ఫోటోల యుద్ధానికి తెలంగాణ బీజేపీ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ కారణమైంది. "వన్ టీమ్, వన్ మిషన్ - వికసిత్ తెలంగాణ" అనే క్యాప్షన్‌తో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతల గ్రూప్ ఫోటోను బీజేపీ పోస్ట్ చేసింది. దీనిపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. ఆ ఫోటోలో సీఎం రేవంత్ రెడ్డిని చేర్చి "అసలు వ్యక్తిని మర్చిపోయారేంటి?" అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. రేవంత్ రెడ్డి, బీజేపీ ఒక్కటేనని చెప్పే ప్రయత్నం చేసింది.బీఆర్ఎస్ పోస్ట్‌పై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ, అంతకుమించిన దూకుడుతో బదులిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ నేత బండి సంజయ్ కాళ్లపై పడినట్లుగా మార్ఫింగ్ చేసిన ఫోటోను తమ అధికారిక ఖాతాలలో పోస్ట్ చేసి ఎదురుదాడికి దిగింది.ఈ మార్ఫింగ్ ఫొటోల వివాదం ఇక్కడితో ఆగలేదు. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై కేటీఆర్, హరీశ్‌రావు వ్యంగ్య పోస్టులు పెడుతుండగా, కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఫామ్‌హౌస్ పాలన, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ఎత్తిచూపుతూ కౌంటర్లు ఇస్తోంది. గతంలో కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోల్‌ను బీఆర్ఎస్ నకిలీ ఖాతాలతో హైజాక్ చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఆ పోల్ ఫలితాలే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ ట్రోల్ చేస్తోంది.ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే డిజిటల్ మాధ్యమాలను వాడుకుంటున్నామని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ మైండ్‌గేమ్‌ను తిప్పికొట్టడానికే తాము కూడా గట్టిగా బదులివ్వాల్సి వస్తోందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ప్రధాన పార్టీల అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచే ఈ స్థాయిలో మార్ఫింగ్ దాడులు జరగడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సోషల్ మీడియా వార్ మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

# రేవంత్ మార్క్
# సింగిల్ హ్యాండ్ ఫైట్...

**హైదరాబాద్, ఆగస్టు 15:**తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న పొలిటికల్ వార్ రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై దాడిని పీక్స్‌కు తీసుకెళ్లింది. టెస్సరాక్ట్ భూ కేటాయింపుల వివాదం, మూసీ ప్రక్షాళన వ్యయం, సీఎం రేవంత్ రెడ్డి సోదరుల ప్రమేయం, లగచర్ల ఘటన, హైడ్రా కూల్చివేతలు తదితర అంశాలను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం రోజుకో ప్రెస్‌మీట్, సోషల్ మీడియా క్యాంపెయిన్లతో హోరెత్తిస్తోంది. అయితే, ఈ స్థాయి పొలిటికల్ అటాక్‌ను ఎదుర్కొని, ప్రభుత్వ ఇమేజ్‌ను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన కమ్యూనికేషన్ గ్యాప్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.బీఆర్ఎస్ నేతలు గుప్పించే పొలిటికల్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రధానంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే మీడియా ముందుకు వస్తున్నారు. అయితే, శ్రీధర్ బాబు శైలి అత్యంత విద్యావంతమైనది, సాంకేతికాంశాల చుట్టూ తిరిగేది. ఆయన పాలసీ రూల్స్, చట్టపరమైన నిబంధనలను కూలంకషంగా వివరించినప్పటికీ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అగ్రెసివ్ , మాస్ పొలిటికల్ అటాక్‌ను కౌంటర్ చేయడానికి ఆ వివరణలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పొలిటికల్ ఆరోపణలకు సమాధానం పొలిటికల్ లాంగ్వేజ్‌లోనే ఉండాలి తప్ప, కేవలం టెక్నికల్ డిఫెన్స్ ఇవ్వడం వల్ల ప్రతిపక్షాలు సృష్టించే నెరేటివ్ జనాల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం ఉందనేది క్యాడర్ భావన.రేవంత్ కేబినెట్‌లో బలమైన వాగ్ధాటి, ప్రతిపక్షాలను ఉతికిఆరేయగల సీనియర్ నేతలు, మంత్రులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష దాడిని ఎదుర్కొనే విషయంలో వారు మౌనం దాల్చడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడిన పలువురు కీలక నేతలు, ప్రస్తుతం తమ తమ శాఖలకే పరిమితమవుతున్నారు తప్ప, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యతను తమ భుజాన వేసుకోవడం లేదు. దీని వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగే వరకు వేచి చూసే ధోరణి ఉందా? అనేది కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది.నేటి రాజకీయాల్లో సోషల్ మీడియానే ప్రధాన ఆయుధం. కేటీఆర్, హరీష్ రావు ప్రతి ఆరోపణను ఎక్స్ , యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్‌లలో ప విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ అత్యంత సమర్థవంతంగా ప్రతికూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ సోషల్ మీడియా వింగ్ మాత్రం దానికి తగిన స్థాయిలో, అంతే వేగంగా డిఫెన్స్ లేదా కౌంటర్ అటాక్ చేయలేకపోతోంది. సాంకేతిక ఆధారాలతో కౌంటర్ వీడియోలు వదలడంలో కాంగ్రెస్ తీవ్రంగా వెనుకబడిపోయింది.ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా బహిరంగ సభల్లో లేదా ప్రత్యేకంగా నిర్వహించే సమావేశాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే, ఒక ముఖ్యమంత్రి ప్రతి చిన్న ఆరోపణకూ సమాధానం చెప్పుకుంటూపోవడం రాజకీయంగా సరైన వ్యూహం కాదనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్



మాట. సీఎంకు మద్దతుగా ద్వితీయామ్నాయ నాయకత్వం , అధికారిక ప్రతినిధులు, మంత్రులు రంగంలోకి దిగి రోజువారీ దాడులను తిప్పికొట్టాలి. కానీ, కాంగ్రెస్‌లో సీఎం ఒక్కరే మాట్లాడటం, మిగిలిన వారంతా ప్రేక్షక పాత్ర పోషించడం వల్ల కేటీఆర్, హరీష్ రావుల దాడి మరింత పదునెక్కుతోంది. ప్రతిపక్షం చేసే దాడిని తక్కువగా అంచనా వేయడం అధికార పార్టీకి ఎప్పుడూ ప్రమాదకరమే. కేవలం దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాంకేతిక వివరణలతో సరిపెట్టకుండా.. అగ్రెసివ్ పొలిటికల్ వాయిస్ ఉన్న నేతలతో ఒక 'కమ్యూనికేషన్ వార్ రూమ్'ను కాంగ్రెస్ వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావుల మైండ్ గేమ్‌కు చెక్ పెట్టాలంటే.. కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ గ్యాప్‌ను భర్తీ చేసుకుని, కలెక్టివ్ అటాక్ మోడ్‌లోకి రావడం తక్షణ అవసరమని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# క్యాష్ కంట్రావర్సీలో
# మంత్రిగారు...



**హైదరాబాద్, ఆగస్టు 15:**విదేశాలలో ఉన్న మనవాళ్లు ఇండియాకు డబ్బులు పంపిస్తుంటారు. ఇది ఎప్పటినుంచో జరుగుతున్నది. కానీ ఆ మంత్రి గారు దీనిని మార్చేశారు. ఏకంగా తెలంగాణ నుంచి విదేశాలకు డబ్బులు తీసుకెళ్లారు. అదికూడా కట్టల కొద్దీ నోట్లతో వెళ్లారు. చివరికి అడ్డంగా దొరికిపోయారుఆ మంత్రి మీద అనేక రకాలుగా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆయన భార్య ఏకంగా రంగంలోకి దిగి కమిషన్ ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తారని అభియోగాలు ఉన్నాయి. పైగా ఆయన నీతి వాక్యాలు చెప్పడంలో దిట్ట. తనకు తాను సంఘసంస్కర్తను అని చెప్పుకుంటారు. కానీ లోపల మాత్రం కమిషన్లు లాగుతూ ఉంటారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మంత్రి పర్సంటేజ్ మినిస్టర్ అవతారం ఎత్తారు. కీలకమైన శాఖలను ఆయన తన వద్ద పెట్టుకున్నారు. అందులో భారీగా కాంట్రాక్టులు.. బిల్లులను మంజూరు చేయడానికి కమిషన్లు వసూలు చేయడం ప్రారంభించారు. ఈయనకు 30% కమిషన్ మినిస్టర్ గా పేరుంది. దీన్నిబట్టి సదరు మంత్రివర్యుల వసూళ్ల స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.మంత్రిగారి భార్య వసూళ్ల వ్యవహారాన్ని చక్కబెడతారని సమాచారం. మీడియం, బిలో మీడియం అమౌంట్లు మొత్తం సదరు మంత్రిగారి భార్యనే సెటిల్ చేస్తారు. హై రేంజ్ అమౌంట్ ను మాత్రమే మంత్రిగారు చూసుకుంటారు. ఇక ఇటీవల ఆ మంత్రి గారు విదేశాలకు వెళ్లారు. అక్కడికి వెళుతూ భారీగా డబ్బులను తీసుకెళ్లారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు విమానాశ్రయంలో అడ్డుకోవడంతో మంత్రిగారికి ఒక్కసారిగా షాక్ తగిలింది. సుమారు గంటన్నర పాటు ఆయన విమానాశ్రయంలోనే కూర్చోవలసి వచ్చింది.."ఇంత భారీ స్థాయిలో డబ్బు ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎందుకు తీసుకెళ్తున్నారు.. ఎక్కడి నుంచి సమకూర్చుకున్నారు వంటి ప్రశ్నలు అక్కడి విమానాశ్రయ అధికారులు వేసినట్టు సమాచారం..అంత భారీ స్థాయిలో డబ్బు తీసుకెళ్లడం పట్ల విమానాశ్రయ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. సదరు మంత్రిని విమానాశ్రయంలోనే నిలిపివేశారు. మంత్రికి ఆహ్వానం పలకడానికి వచ్చిన వారంతా ఈ ఘటన గురించి తెలుసుకొని షాక్ కు గురయ్యారు. ఆ తర్వాత అక్కడివారు విమానాశ్రయ అధికారులను ఒప్పించడంతో.. ఆ డబ్బు తీసుకెళ్లడానికి లైన్ క్లియర్ అయింది. అయితే ఆ డబ్బును సదరు మంత్రి అక్కడికి ఎందుకు తీసుకెళ్లారు.. దాంతో ఏం చేయబోతున్నారనేది.. ఇప్పుడు రాజకీయ వర్గాలలో తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. ఓ వర్గం మీడియా దీనిని దాచే ప్రయత్నం చేసినప్పటికీ సోషల్ మీడియా స్ట్రాంగ్ కదా..ఎలా దాగుతుంది..మొత్తానికి అంతా తెలిసిపోయింది.

# నల్గొండే మా ఊపిరి



**నల్గొండ, ఆగస్టు 15:**నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపజేసి, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ నేల చూపిన త్యాగం, ఆత్మగౌరవం స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకలని అభివర్ణించారు. తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 5.35 లక్షల మంది రైతులకు రూ. 715 కోట్ల రైతు భరోసా, 1.99 లక్షల మంది పింఛనుదారులకు రూ. 51.28 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 17,873 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి 4,360 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2.56 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.నల్గొండ పట్టణంలో 24 గంటల మంచినీటి సరఫరా లక్ష్యంతో రూ. 83 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే కాకుండా, పట్టణాభివృద్ధి కోసం మరో రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రూ. 20 కోట్లతో ఎన్ఏసీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అమరవీరుల త్యాగాల సాక్షిగా నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 14(స్కై న్యూస్):**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఉదయం 07:40 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పి టి . శ్రీనివాస రావు జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు,జిల్లా ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 79 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవాచేయాలని మన విధులను గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చెయ్యాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరిని సమానంగా చూడటం, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు. భిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాల కలయిక మన భారత దేశం అని, ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని, భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ముఖ్యం గా




పోలీస్ డిపార్ట్మెంట్ శాంతి భద్రతలను కాపాడాలని, కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడుతేనే రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు తన పని నీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు,ప్రభుత్వం పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.అదనపు ఎస్పీ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖ మరియు ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన శాంతియుతమైన మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలుగుతామని తెలిపారు. తరవాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్–2 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన సేవ పతకాలలో జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపిక అయిన అధికారులకు జిల్లా ఎస్పీ గారు పతకాలు అందజేశారు.

సేవ పతకాలు అందుకున్న అధికారులు.

**సేవా పతకాలు అందుకున్న అధికారులు:**

1. యూ.యూ. శ్రీనివాసులు, ఏఎస్ఐ – ఉత్తమ సేవా పతకం
2. సీహెచ్. నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ (ఎఫ్), డీఎస్బీ, గద్వాల – సేవా పతకం
3. వి. శ్రీనివాసులు గౌడ్, ఏఎస్ఐ, కోదండపూర్ – సేవా పతకం
4. ఎం.డి. జమీరుద్దీన్, ఏఎస్ఐ, మానవపాడు – సేవా పతకం
5. కె. వెంకటరామిరెడ్డి, ఏఎస్ఐ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ – సేవా పతకం.

అలాగే జిల్లాలో 43 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ శంకర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పి, మొగిలయ్య , సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ ఓ సాయి కృష్ణ, గద్వాల్ సిఐ టి. శ్రీను, ఆర్ ఐ లు వెంకటేష్ ,నరేష్, హరీఫ్,ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## -జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య

**వేములవాడ, ఆగస్టు 15(స్కై న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్–143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు,అనంతరం జర్నలిస్టులంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు,దేశభక్తిని చాటుతూ 'జై జవాన్.. జై కిసాన్.. వందేమాతరం.. భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు,అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. దేశ



స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహాత్మా గాంధీ, భగత్సింగ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తదితర మహనీయుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు,దేశం కోసం పోరాడి అమరులైన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత అని అన్నారు. మహనీయులు కలలుగన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు,ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలు, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాత్రికేయులు తమ వంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్రావు, నేరెళ్ల కమలాకర్, ఉపాధ్యక్షులు సీహెచ్ దేవరాజు,వొరగంటి విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు జిల్లా రమేష్, కంటాల విజయ్, సెక్రటరీ ఫహద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జింక శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, కొడెం గంగాధర్, షబ్బీర్, పండుగ స్వామి, ఆసిమ్, లక్ష్మణ్, పొగుల వేణు, బండి హరీష్, ఇమ్రాన్, సోహెల్ అజరొద్దీన్, శివ, బుస్స కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# ప్రతిభ పురస్కరం అందుకున్న కాకర్ల...



**నారాయణపేట ఆగస్టు 15: (స్కైన్యూస్)**హౌజింగ్ బోర్డు కార్పొరేషన్ లొ సేవలు అందించినందుకు కాకర్ల భీమయ్య స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా పురస్కారం అందుకున్నారు.గత 40సంవత్సరాల నుండి జూనియర్ అసి స్టెంట్ ఉద్యోగిగా ప్రభుత్వనికి తనవంతుగా సేవలు అందించి నందుకు సేవలను గుర్తిస్తూ శనివారం పరేడ్ గ్రౌండ్ లొ జరిగిన అవార్డుల కార్యక్రమంలొ భాగంగా కాకర్ల భీమాయ్య కు రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి,కలెక్టర్ సి హెచ్ ప్రియాంక చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందించి సత్కరించారు.అనంతరం మంత్రి శ్రీహరి మాట్లాడుతు తాను మక్తల్ సర్పంచ్ గా ఉన్నప్పటి నుండి కాకర్ల భీమయ్య హౌసింగ్ కార్పొరేషన్ లొ విధులు నిర్వహిస్తూ వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ న్నందుకు ప్రభుత్వం గుర్తిస్తూ పురస్కారం అందుకోవడం గర్వకారణం అభినందించారు.

# ఆటో యూనియన్ ఆధ్వ ర్యంలో స్వతంత్ర వేడుకలు

**నారాయణపేట ఆగస్టు 15:** (స్కైన్యూస్)నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్



గౌరవ అధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ ముప్వన్నెల జెండాను ఆవిష్కరించిన: ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర భూత్పూర్ ఆగస్టు 15 (స్కై న్యూస్);** భూత్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. జాతీయ జెండాను ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే





పిలుపునిచ్చారు.ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1కోటి 06 లక్షల 28 వేల 092 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలోని సుమారు 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు ఆహార భద్రతను మరింత పటిష్టంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానం దోహదపడుతుందని అన్నారు.పేదల కడుపు నింపడం, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ నాయకుల వేషధారణలో సందీప

**చిన్న చింతకుంట ఆగస్టు 15 (స్కై న్యూస్);** జాతీయ నాయకుల వేషధారణలో సాందీప పాఠశాల విద్యార్థులు 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపాల్ కృష్ణయ్య సమక్షంలో చిన్నచింతకుంట సాందీప పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. వేషధారణ లో భరతమాతగా అనన్య, తెలుగు తల్లిగా శ్రావణి , ఝాన్సీ లక్ష్మీబాయి గా నిహారిక, మహాత్మా గాంధీ గా భార్గవ్ రామ్ , అల్లూరి సీతారామరాజు గా అభిరామ్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా ప్రణవ్ , సుభాష్ చంద్రబోస్ గా విశాల్ , భగత్ సింగ్ గా ఈషన్, నెహ్రూగా నంద కిషోర్ , మదర్ తెరిస్సా గా మహిమ లలిత తమ తమ పాత్రలతో గ్రామ పురవీధులలో తిరుగుతూ గ్రామస్తులను ఆకర్షించారు. అనంతరం బస్టాండ్ కూడాలీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఇట్టి




కార్యక్రమంలో చిన్న చింతకుంట మండల తహసీల్దార్ ఎల్లయ్య, ఎ ఎస్ ఐ వెంకటస్వామి జాతీయ నాయకుల వేషధారణ వేసిన విద్యార్థులను ప్రశంసిస్తూ వారికి షేక్ అండ్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**మక్తల్ ఆగస్టు 15( స్కై న్యూస్ )**

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో అమరుల త్యాగ ఫలితమే స్వతంత్రమని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సంక్షేమ ఫలాలు దేశంలోని పేదలందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్టవుతుందని పేర్కొన్నారు. 86. స్వాతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట




జిల్లా మక్తల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు. జాతీయ పతకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా గాంధీ. నేతాజీ సుభాష్ చంద్రబోస్. అల్లూరి సీతారామరాజు. చంద్రశేఖర్ ఆజాద్.సర్దార్ వల్లభాయ్ పటేల్. జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం లభించిందన్నారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారి వీరోచిత పోరాటం వల్లే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మంత్రి వారికి శ్రీహరి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం. అభివృద్ధి దేయంగా పనిచేస్తుందన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికీ సొంతగూడులేని పేదలు ఉన్నారని. వారందరికీ సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వము రూ. 5. లక్షలు అందిస్తుందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజయ్య. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జి. రాజ లక్ష్మారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్లు. వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో మున్సిపల్ కార్మికుల వేతన కోతపై మంత్రి వాకిటి శ్రీహరికి వినతి

**మున్సిపల్ కార్మికుల వేతనాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎండార్స్ మెంట్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం TUCI (టియుసిఐ ) జిల్లా కోశాధికారి కొలిమి రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు.**

**మక్తల్ ఆగస్టు 15 ( స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపార్టీలో శనివారం రోజు మున్సిపల్ కార్మికుల వేతనాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎండార్సమెంట్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారంఖజ×( టియుసిఐ) జిల్లా కోశాధికారి కొలిమి రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వాకిటి




శ్రీహరి గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గతంలో అమలు చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులను మూడు కేటగిరీలుగా విభజించి వేతనాలు చెల్లించాలని గుర్తు చేశారు. కేటగిరి 1. రూ. 16,600. కేటగిరి 2: రూ. 19,500. కేటగిరి 3 : రూ. 22,750. అయితే వీటి వల్ల ప్రభుత్వం విడుదల చేసిన ఎండార్స్ మెంట్ ( జీవో నెంబర్ 63. 60.ల ఆధారంగా ) ప్రతి కార్మికుడికి నెలకు రూ. 1000 నుంచి రూ 3000 వరకు జీతం తగ్గే ప్రమాదం ఉందన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరల పెరగడంతో జీతాలను తగ్గించటం అంటే మున్సిపాల్ కార్మికుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దక్షణమే ఈ ఎండార్స్ మెంట్ ను రద్దుచేసి కేంద్ర వేతన సంఘం సిపార్సుల మేరకు రూ. 26,000. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖజ× నాయకులు. మున్సిపాల్ సిబ్బంది గంగన్న. ఆశన్న. రవి. బండారి బాలు. జి. కృష్ణయ్య. సుజాత. ఆకాష్. హనుమంతు. రామలింగం. వెంకటేష్. డి. నరసింహులు. బండారి మల్లేష్. మారుతి. మారెప్ప. బాబు. తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం...

**నారాయణపేట ఆగస్టు 15: (స్కైన్యూస్)** నారాయణపేట బిజెపి జిల్లా కేంద్ర కార్యాలయంలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యు లు నాగురావు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామ య్యాగౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా అత్యయాదవ్ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సభ్యులు రఘువీర్ యాదవ్, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు,బి జె వై ఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప వినాయక మండపం భూమి పూజ

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కై న్యూస్)** పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ అయ్యప్ప కాలనీవాసులు వినాయక మండపం నిర్మాణ భూమి పూజను శనివారం నాడు అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు గవ్వ మఠం విజయ్ కుమార్ భూమి పూజ కాలనీవాసులతో



నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో నిర్వహించే ప్రతి ఉత్సవం పండుగలను ఈ వినాయక మండపంలో సామూహికంగా నిర్వహించాలని తీర్మానించారు.మంటప నిర్మాణానికి కాలనీవాసులు ఆధ్వర్యంలో వారి ఔదార్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీకి ఈ మంటపం ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. 2002 నుండి ప్రతి సంవత్సరం పలు సంబరాలను వినాయక చవితి,దసరా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు,భోగి, సంక్రాంతి,అయ్యప్ప వేడుకలు కాలనీవాసులు సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొల్గర జగదీష్, శివ,సురేష్, శ్రీశైలం, వంశీ, శివరాజు,విజయ్,మోహన్,సాయి,పవన్, భరత్,జజుల నరేష్ , పి రాజు,పి.శివ,సత్యం, తిరుపతయ్య,ఈశ్వర్, తైలి శ్రీనివాసులు,బాలరాజు కాలనీవాసులు చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట ఆగస్టు 15: (స్కైన్యూస్)**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనా న్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభి వృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచే యాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బందిబాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, డీఆర్‌ఓ రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, ఏవో అనిల్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**క్యాంపు కార్యాలయం, జెడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**

అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేశంపేట లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కేశంపేట ఆగస్టు 15(స్కై న్యూస్):**కేశంపేట మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ టి రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ నరహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని దేశభక్తి, జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...



**చిన్న చింతకుంట ఆగస్టు 15 (స్కై న్యూస్);** 80 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి, ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటస్వామి, తాసిల్దార్ ఎల్లయ్య, ఎంపీడీవో అనురాధ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాల ఫలితంగా మన కు లభించిన ఈ స్వేచ్ఛ భారతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం. దేశభక్తి ఐక్యత సమానత్వంతో దేశ ప్రగతికి మన వంతు కృషి చేద్దాం అన్నారు. మండల ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.చైర్మన్ కొడపాక విట్టల్



**పాపన్నపేట,ఆగస్టు15 (వార్తతరంగాలు):**మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద శనివారం రోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ కొబ్బరికాయ కొట్టి జండా విష్కర చేశారు. ఈకార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విఠల్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి,డైరక్టర్లు దాసరి యాదగిరి,పల్లె లక్ష్మణ్, జూకంటి



సంగయ్య,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వళ్ళందేశీ శ్రీనివాస్,పద్మశాలి నాయకులు పోల శ్రీనివాస్,పల్లె రాములు,శివకుమార్, చామంతుల మల్లయ్యా,తూర్పు రాములు,తూర్పు రమేష్, యూగేందర్,బీకొంండ రాములు, సంపత్,పల్లె సాయి,రాజేష్,పల్లె రాజు,కొడపాక బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాకరే సేవలు చిరస్మరణీయం..బిజెపి



**నారాయణపేట ఆగస్టు 15 (స్కైన్యూస్):** నారాయణపేట మున్సిపల్ మాజీ చెర్మెన్ రామచంద్ర సాకరే వర్ధంతి సందర్భంగా 2నిమిషాలు మౌనం పాటించి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,జిల్లా,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ







**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆగస్టు 15(స్కై న్యూస్)రామ**గుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్., మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝామాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, చేసిన ప్రాణబలిదానా చిరస్మరణీయమైనా అన్నారు. వారి త్యాగాల ఫలితంగాన మనం స్వేచ్ఛాయుతమైన ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి ఎంతో ముఖ్యమైన రోజని, బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ రోజు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన చారిత్రక ఘట్టమని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. అభివృద్ధితో పాటు సమాజంలో సామరస్యం,ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో పోలీసు శాఖ కూడా ప్రజలతో కలిసి పనిచేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ట్రాఫిక్ నిర్వహణతో పాటు విపత్తులు,అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. విధుల స్వరూపం, పరిస్థితులు మారుతున్నప్పటికీ పోలీసుల లక్ష్యం ఒక్కటేనని,ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోలీసు శాఖలో చేరామని పేర్కొన్నారు. అదే సేవాభావం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు,రాష్ట్ర అభివృద్ధికి పోలీసు అధికారులు,సిబ్బంది తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సీపీ విజ్ఞప్తి చేశారు. పోలీసులతో సమన్వయంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు,సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు–పోలీసులు సమన్వయంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా అన్ని విధాలా కృషి చేస్తామని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్,సీఐలు, ఎస్ఐలు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం,రమేష్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్,సందీప్, సంధ్య,సీసీ సందీప్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది, సీపీఓ,ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి..

**జిల్లా ఎస్పీ వినీత్**

**నారాయణపేట ఆగస్టు15: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునిశనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయ ణపేట జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూఎందరో స్వాతంత్ర్య సమరయో ధులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేయడం వల్లే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయు వులు పీలుస్తూ స్వతంత్రంగా జీవిస్తున్నా రని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకో వాలని సూచించారు. స్వాతంత్ర్యసమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ సేవకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

**ప్రజా సేవే పోలీసుల ప్రధాన లక్ష్యం**

జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ప్రజలకు



మెరుగైన సేవలు అందిం చేందుకు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పనిచేసి నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో, క్రమశిక్షణతో నిర్వర్తించా లని తెలిపారు. ప్రజల సమస్యలను సానుభూతి తో విని, వారికి చట్టపరంగా తక్షణ సహాయం అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా మంచి గుర్తింపు పొందిందని ఎస్పీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతికతను పూర్తిస్థాయి లో అలవర్చుకుని విధుల్లో సమర్థవంతంగా వినియో గించుకోవాలని సూచించా రు. సైబర్ నేరాలు, ఆధునిక నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నందున పోలీస్ సిబ్బంది ఎప్పటిక ప్పుడు కొత్త సాంకేతికత, ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు చేరువగా ఉంటూ, ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తిం చాలని ఎస్పీ సూచించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, వారి సమస్యలను పరిష్కరించ డం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చాలని, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగ య్య, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి...

**అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల అమలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**ఐడిఓసిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 14(స్కై న్యూస్):**జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వారందరికీ, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముందుకెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, తదితర ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్య, ప్రజాస్వామిక దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాలను వెనుకబడ్డ జిల్లా అనే పేరును రూపు మాపేందుకు పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. వచ్చే



ఏడాది ఆగస్టు 15 నాటికి జిల్లా అనేక రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా పనిచేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుటుంబ సభ్యులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆర్యవైశ్యుల సేవాలు

**ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు బిళ్ళకంటి హరిబాబు.**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కై న్యూస్)** దేశ స్వాతంత్రోద్యమంలో అహింసాయుతంగా పోరాడి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టిన జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆర్యవైశ్యులు సబ్బండ వర్గాలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు అన్నారు శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర ఉద్యమ చరిత్రను వివరించారు. గ్రామ



స్వరాజ్యం తోనే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి మహాత్మా గాంధీ గ్రామానికి అనేక సూచనలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు మిడిదొడ్డి అంజయ్య యువజన అధ్యక్షుడు నరేష్ మహిళా అధ్యక్షురాలు బాదం సునీత తో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం తో పాటు మహిళ యువజన ఆలయ కమిటీ సభ్యులు పలువురు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# సమానత్వం సామాజిక న్యాయంకే సంక్షేమ పథకాలు....

**ఫలాలు అందరికీ అందించేందుకే గ్రామ సభలు.**

**అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కైన్యూస్)** రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం సామాజిక న్యాయం కల్పించేందుకు సంక్షేమ పథకాల రూపంలో నిధులను కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు శనివారం 81 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు సంస్థలలో మరియు పలు స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు పోలీస్ పర్యట మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు వేడుకలకు ఎంపీ డాక్టర్ మల్లురవి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి డాక్టర్ వంశీకృష్ణ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సకల జనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం



ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కరించేందుకు గ్రామాలలో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రజావాణి లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర అభివృద్ధితోపాటు సామాజిక ఆర్థిక అసమాన తలను తొలగించడం పేద బడుగు బలహీన వర్గాల యువతకు అండగా నిలబడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా నేడు ప్రజలు స్వాతంత్ర ఫలితాలను అనుభవిస్తున్నారని అన్నారు యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ సునీంద్ర కుమార్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## పాఠశాలకి జిరాక్స్ మిషన్ బహుకరించిన రిటైర్డ్ హెడ్మాస్టర్

**మక్తల్ ఆగస్టు 15( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం పాతర్చేడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 80 స్వాతంత్ర్య దినోత్సవం శుభ సందర్భంగా ప్రాథమిక పాఠశాలకు జిరాక్స్ మిషన్ ని గ్రామ రిటైర్డ్ హెడ్మాస్టర్ రిటైర్డ్ టీచర్ బోలుబండ సంజన సార్, ౹ు౹ా రాములు సార్ వారి ఇద్దరూ కలిసి దాతలుగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాజమ్మల్లా నరసింహులు గారు పాఠశాలలోని బాత్రూం పైన వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది మరియు జ= వెంకటేష్ గారు పాఠశాలలోని పలు అభివృద్ధి పనులకు పనులకు తనవంతుగా 3000/ రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది ఇట్టి దాతలను ప్రాథమిక పాఠశాల ౹వీ నరేష్ సార్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి సార్ మరియు గ్రామ సర్పంచ్ లండకాడి లింగమ్మ మన్యం గారు గ్రామ ఉప సర్పంచ్ వాకిటి ఆంజనేయులు గ్రామ పెద్దలు ఏర్పుల ఆంజనేయులు నెట్టెంపాడు చంద్రప్ప బైని ఆశప్ప వార్డు సభ్యులు గద్వాల కొండన్న నక్క అంజమ్మ ఎల్లప్ప గారు పట్నం నరసింహ చీ రాజు మరియు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు లంకాల మహేష్ గార్ల సమక్షంలో వారి విషయాల్లో సన్మానించడం జరిగింది





## మక్తల్ కోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మక్తల్ ఆగస్టు 15( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా మక్తల్ కోర్టు ఆవరణలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం కోర్టు సిబ్బంది న్యాయవాదుల తో కలిసి మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి...

**బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15 (స్కై న్యూస్)** దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు అన్నారు శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరయోధుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో భారత్ ముందుకు సాగుతుందని ఎన్నో సాహసోపేత నిర్ణయాల వల్ల ప్రపంచంలోని దేశాలు భారత వైపు చూస్తున్నాయని



వివరించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల ప్రయోజనాల కోసమే ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి పొలాలు అందాలనే ప్రధాని లక్ష్మన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి కార్యాలయ కార్యదర్శి చందు జిల్లా కోశాధికారి రాజా రామేశ్వరరావు దళిత మూర్చ జిల్లా అధ్యక్షులు భూషయ్య ఓబిసి జిల్లా అధ్యక్షులు జెట్టి వెంకటేష్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు నారాయణ చారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోల్ దాస్ రాము పట్టణ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ రూరల్ మండల అధ్యక్షుడు నోమేశ్వర్ రెడ్డి తాడూరు మండల అధ్యక్షుడు సుదర్శన్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయకులు సత్యనారాయణ వెంకటేష్ రంజిత్ సంతోష్ యాదగిరిరావు విష్ణు శ్రీకాంత్ లక్ష్మణ్ రమేష్ శివ శ్రీనివాస్ సూరి తదితరులు పాల్గొన్నారు

## శ్రీశనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో అభిషేక పూజలు...

**బిజినేపల్లి ఆగస్టు 15 (స్కైన్యూస్):** మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



## సంఘటిత పోరాటాల వల్లే దేశానికి స్వాతంత్రం...

**అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యం**

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కైన్యూస్)** దేశ ప్రజల సంఘటిత పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందని దేశ స్వాతంత్రోద్యమంలో ఎందరో మహానుభావులు తన ప్రాణాలను త్యాగం చేశారని భారీ త్యాగాలను మననం చేసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మత ప్రాంత విభేదాలు ఉండకుండా సమాన హక్కులు అవకాశాలు ఉండేలా అసమానతలు లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యం అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక హక్కులను కాలరాస్తుందని తెలంగాణ రాష్ట్రం కూడా ఆర్టికల్ 3 ద్వారానే సాధ్యమైందన్నారు. రాజ్యాంగ పలాలు అందరికీ అందేలా కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# విద్యాభివృద్ధికి నాలుగు నెలల వేతనం విరాళం

**ఉట్కూర్ ఆగస్టు 15 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని ఎడవెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య వసతులు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని ఎడవెల్లి సర్పంచు ఎస్.ఆంజనేయులు ఆదర్శంగా నిలిచారు. తన నాలుగు నెలల వేతనాన్ని విరాళంగా అందజేశారు. స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని. శనివారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పరిధిలోని ఎడవల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు పాఠశాల అభివృద్ధికి సంబంధించిన చెక్కును అందజేశారు. విద్యార్థుల విద్యభ్యాసానికి తోడ్పడేందుకు విద్య వారంటీలను నియమించడంతో పాటు పాఠశాల అవసరాలకు



వినియోగించేలా నెలకు 6500 చొప్పున 4 నెలలకు సంబంధించిన మొత్తాన్ని అందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తే విద్యార్థులకు మరింత మెరుగైన విద్య వాతావరణం కల్పించవచ్చన్నారు. తన వేతనాన్ని పాఠశాల అభివృద్ధికి అందజేసిన సర్పంచ్ అంజనీయులు సేవ బావాని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన తీసుకున్న నిర్ణయం ఇతర ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కల్పన. ప్రజా అతినిధులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం వల్లే స్వేచ్ఛ సమానత్వం హక్కులు







**దేశాభివృద్ధిలో పౌరుల పాత్ర కీలకం.**

**త్యాగాలను స్మరించుకోవడం బాధ్యత.**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కైన్యూస్)** దేశానికి స్వాతంత్రం లభించడం వల్లే ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం హక్కులు సాధ్యమయ్యాయని స్వాతంత్ర ఉద్యమంలో మహానుభావులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని దేశాభివృద్ధిలో పౌరుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు కూచుకుళ్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణీ చేశారు అనంతరం పార్టీ కార్యాలయ స్థలంలో జాతీయ జెండాను ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎగురవేయగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు అనంతరం హౌసింగ్ బోర్డు లో మైండ్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి ఒక్కరు అర్హులకు పథకాలు అందేలా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతతో పనిచేసినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి పెద్ద పీట వేసేందుకు గ్రామాలకు అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావడం అభినందనీయమని దివ్యాంగులను ఆదుకోవడం తమ లక్ష్యం అన్నారు ఆయా కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఐ పీ ఎం కార్యాలయం లో ఘనంగాస్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**హైద్రాబాద్ ఆగస్ట్ 15;**దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగదనుల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం అని ఐ పీఎం డైరెక్టర్ శివలీలా అన్నారు.80 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నారాయణ గూడ ఐ పి ఎం కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా శివలీలా మాట్లాడుతూ త్యాగద నుల స్ఫూర్తి నిఆదర్శనంగా తీసుకొని దేశంకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లోతెలంగాణ రీజనల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు. ఆర్ నవీన్ కుమార్



ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్. కార్యదర్శి సయ్యద్ అకరం హుస్సేన్ ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా
# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించి ప్రసంగించిన జిఎం వెంకటరమణ

**సింగరేణి ఆగస్టు 15 (స్కై న్యూస్ ):**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రసంగించారు అనంతరం ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఏఐటిరయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో ఉదయం 10 గంటలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌డ పీసీ సిబ్బంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కవాతును ముఖ్య అతిథి సీ.హెచ్. వెంకటరమణ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏరియా జీఎం సీ.హెచ్. వెంకటరమణ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు కలలుగన్న బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అనేది కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాదని, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించడమే నిజమైన దేశభక్తి అని జీఎం పేర్కొన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి, తద్వారా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని, సింగరేణి కార్మికుల కష్టపడి పనిచేసే తత్వం, అంకితభావం సంస్థ పురోగతికి ప్రధాన బలమని అన్నారు.



సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉద్యోగులు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన ఎస్‌డ పీసీ సిబ్బందికి కామెండేషన్ సర్టిఫికెట్లు/ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. చివరగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగస్వాములైన సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, ఎస్‌డ పీసీ సిబ్బంది విద్యార్థులకు మెమెంటోలు అందజేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.ఈ కార్యక్రమం లో జిఎం సిహెచ్ వెంకటరమణ తో పాటు ఎస్వో టు జీఎం గోవిందరావు, ఏజీఎం సివిల్ రామకృష్ణ ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిఘయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏరియా సేఫ్టీ అఫీసర్ అభిలాష్, డీజీఎం ఈఅండ్ఎం క్రిస్టోఫర్, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటికయూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన గడల శ్రీనివాస్ రావు

### స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి



**కొత్తగూడెం ఆగస్ట్ 15( స్కై న్యూస్)::** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్య ఫలాలు లభించాయని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్త, మాజీ వైద్యారోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్యంతో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానంలో ఉందని, 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్రం వచ్చిందని సభలు చేసి సంబరపడిపోగానే సరిపోదు సాధించిన దానికి సంతృప్తి చెంది అది విజయం అనుకుంటే సరిపోదు అంటూ గేయాన్ని అయన వినిపించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంబరాలు చేసుకోవడంతోనే బాధ్యత పూర్తికాదని తెలిపారు. దేశం మనకు ఏమిచ్చిందన్నదానికంటే దేశానికి మనం ఏమిచ్చామనే విషయాన్ని ప్రతి పౌరుడు ఆలోచించాలని సూచించారు. రాజకీయ ప్రతినిధిగా, దేశ పౌరుడిగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నామా లేదా అన్నది ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావడంతో మౌలిక వసతుల కల్పనలో కొంత వెనుకబడి ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లాలో అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. రానున్న అన్ని ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసి తన సత్తా చాటుతుందని అన్నారు. సెప్టెంబరులో ఖమ్మంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు
# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సింగరేణి ఆగస్ట్ 15( స్కై న్యూస్):** ప్రధాన కార్యాలయం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమల రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్‌డపిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయము నందు డైరక్టర్ (పిఅండ్‌పి) కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్ సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ సంధర్భం గా డైరక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమల రావు సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు పాత్రికేయ మిత్రులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 2025-26 విద్యా సంవత్సరం లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన సింగరేణి పాటశాల విధ్యార్థినీ విద్యార్థులకు, ఉత్తమ స్కౌట్ రెంజర్లకు బహుమతులను అందజేశారు. సింగరేణి సంస్థ ద్వారా అందజేసే మెరిట్ స్కాలర్ షిప్ అందుకుని ప్రతిష్టాత్మక



ఎన్ఐటీ వరంగల్‌లో కెమికల్ ఇంజనీరింగ్ చదివి, ఆ తర్వాత గేట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎం.టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పూర్తి చేసి ప్రస్తుతం బెంగళూరు ఐఐఎం లో పీహెచ్‌డీ చేస్తున్న సింగరేణి ఉద్యోగి కుమారుడైన కంచర్ల ప్రణవ్ కు బహుమతిని ప్రధానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమల రావు తో పాటు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిఅండ్‌పి)




కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, , వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్‌డపిసి సిబ్బంధి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో సమస్యలపై పోరాటాలు

### మాజీ మంత్రి నివాసంలో స్వాతంత్ర వేడుకలు



**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కై న్యూస్)** స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న అరాచక పాలనపై పోరాటాలు నిర్వహిస్తామని బిఆర్ఎస్ నాయకులు సత్యం భీముడు అహ్మద్ వెంకటేశ్వర్లు వెంకటస్వామి విష్ణు చారి లు అన్నారు శనివారం మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి స్వగృహంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను సీనియర్ నాయకులు ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని స్వాతంత్ర ఉద్యమం పూర్తి రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాల తరహాలో వైఫల్యాలపై పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూడింటి వెంకటేశ్వర్లు రాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నర్సింగ్ ఆఫీసర్ బడికిల శంకరమ్మ

### రామవరం యూపీహెచ్‌సీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కొత్తగూడెం ఆగస్ట్ 15( స్కై న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్ బడికిల శంకరమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. అనంతరం సిబ్బంది, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్ బడికల శంకరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్పందన, ఏఎన్ఎం పద్మ, రాజేశ్వరి, కవిత, శ్రీలక్ష్మి, తార, ఆశ వర్కర్లు భవాని , రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఉట్కూర్ లో ఘనంగా నిర్వహించిన
# స్వతంత్ర వేడుకలు...

**వాడవాడాలా రెపరెపలాడిన మువ్వన్నెల జండా**

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ**

**దేశభక్తి కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు**

**ఉట్కూరు ఆగస్టు 15 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలోని ఆయా గ్రామాల్లో 8వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వివిధ వేషధారణలతో నిర్వహించిన. ప్రభాత్ బేరి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండలంలోని పలు ప్రాంతాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా ఉట్కూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అశోక్ కుమార్. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శంకర్ నాయక్. ఏవో కార్యాలయంలో ఏవో గణేష్



రెడ్డి. పశు వైద్యశాలల్లో డాక్టర్ యమునా. ఉట్కూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎం రేణుక భరత్. సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బాల్ రెడ్డి. ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంఈఓ మాధవి. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉట్కూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సంతోష్. మండల మహిళా సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు శివలీల. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు అధ్యక్షులు ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు. అంగన్ వాడి కేంద్రాల్లో అంగన్ వాడి టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నింగిరెడ్డి. ఎంపీడీవో పావని. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర రెడ్డి. బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రమేష్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కేసముద్రం ,15,(స్కై న్యూస్):**కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ,జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకొని ప్రిన్సిపల్ పరిమి నవీన్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం గల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుక 1947 ఆగస్టు 15 బ్రిటిష్ ల నుండి విముక్తి పొంది రోజును జాతీయ పండుగ ఈ కార్యక్రమంలో పేరెంట్ చంద్రారెడ్డి త్రిబుల్ ఐటీ లో సీటు లభించిన విద్యార్థులకు చెక్కు రూపంలో చిరు కానుకను సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుజాత రామచంద్రన్ వార్డ్ మెంబర్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# స్వాతంత్ర ఫలాలకై కమ్యూనిస్టుల పోరాటాలు

**మతోన్మాదం దేశానికి ప్రమాదకరం.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధశీ పర్వతాలు.**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15 (స్కై న్యూస్)**భారతదేశ స్వాతంత్రానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధశీ పర్వతాలు అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల జెండాను ఆయన ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటానికి ముందే ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకుందని అలాంటి కమ్యూనిస్టు పార్టీ గురించి ఈ దేశంలో ఉన్న మతతత్వవాదులు ఈ దేశానికి నిజమైన వారసులం మేమే అని గొప్పలు చెప్పుకుంటూ భారత దేశ స్వాతంత్రాన్ని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. దేశ స్వాతంత్రానికి ముందు ఈ దేశంలో బిజెపి పార్టీ లాంటి లేవని అలాంటివారు కమ్యూనిస్టులు విమర్శించే నైతిక హక్కు వారికి లేదని ఆయన అన్నారు. గాంధీని చంపిన గాడ్సే వారసులు ఈ దేశంలో పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య లౌకిక సంబంధాలు కాకుండా మతం పేరుతో దేవుళ్ల పేరుతో పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా అధికార దురహంకారం పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా దేశంలో యువత పైన దాడులు చేస్తూ లాఠీలతో తూటాలతో సమాధానం చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ దేశంలో రైతాంగ పోరాటాన్ని నడిపి పేద ప్రజలకు భూములు పంచిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టులుదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మతతత్వవాదులు మతం పేరుతో దేవుళ్ళ పేరుతో



రాజకీయాలు చేయకుండా సమస్యలు ఎజెండాగా పనిచేయాలని ఆయన ఆయన అన్నారు. ఇప్పటికైనా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన కమ్యూనిస్టుల గురించి అవాక్కులు చవాక్కు లు కాకుండా ప్రజా సమస్యల కోసం విద్యార్థుల కోసం పనిచేయాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య కొంపల్లి అశోక్ తారా సింగ్ అంతటి కాశన్న మాజీ ఎంపిటిసి ఏ యాదయ్య జిల్లా నాయకులు మధు వెంకటేష్ ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు వంశీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కాశన్న మల్లికార్జున్ కురుమయ్య చారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

వార్తాతరంగాలు
ఆదివారం 16 ఆగస్టు 2026

## ఈడిగోనిపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



ఈడిగోనిపల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కబడ్డీ రమేష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులు మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా మన ఈడిగోనిపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే మన లక్ష్యం. గ్రామాభివృద్ధి అనేది ఒక్కరితో అయ్యేది కాదు కుల మత రాజకీయ విభేదాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ యువకులు, పెద్దలు కలిసికట్టుగా కృషి చేసినప్పుడే మన గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతుంది అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విద్యార్థులు సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు నెంబర్ లు పెద్దలు యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నవారు...

# ఆదర్శ సమ్మేళనం...

**తెల్కపల్లి 15 ఆగస్ట్ (స్కై న్యూస్):** ఆలేరు ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులకు 2006–07 బ్యాచ్ ప్రోత్సాహక బహుమతులు ఆలేరు ఉన్నత పాఠశాలలో 2025 పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 2006–07 పాఠశాల పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఘనంగా సత్కరించింది. 2025లో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 2006–07 బ్యాచ్ సభ్యులు ప్రైజ్ మనీతో పాటు ప్రైజులని అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బ్యాచ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం, విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించడం తమ



బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు 2006–07 బ్యాచ్ సభ్యులను అభినందిస్తూ, పూర్వ విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, + నరహరి ఉపాధ్యాయులు గ్రామం సర్పంచ్ ఆనంద్ ఉపసర్పంచ్ మల్లేష్ వార్డు మెంబర్లు యువజన నాయకులు గ్రామం పెద్దలు విద్యార్థులు, 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ వ్యాసరచన, ఉపన్యాస తదితర పలు కార్యక్రమాలకు బహుమతులు ప్రదానం చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, వార్డు సభ్యుడు వెంకటయ్య, నవీన్, ప్రదీప్, కోచ్ మల్లేష్, వీరస్వామి, ఆనంద్ కుమార్, మహేష్, ఆనంద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు అందనేయులు, మల్లేష్, శ్రీను, రాజు, రామకృష్ణ లింగమయ్య, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దర్గాలో గంధం ఊరేగింపు లో హాజరై చందర్ సమర్పించిన హైకోర్టు అడ్వకేట్ సరోజ్ రెడ్డి....

**దేవరకద్ర, అడ్డాకుల ఆగస్టు 15 (స్కై న్యూస్);** అడ్డాకల మండలం కందూర్ గ్రామంలో ని పెద్ద దర్గా లో శనివారం జరిగే గంధం ఊరేగింపు ఉత్సవానికి ఆలయ నిర్వాహకుల ఆహ్వాన మేరకు హాజరై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్న హై కోర్టు న్యాయవాది ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డినీ ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేశ నిర్మాణం కోసం విద్యార్థులు దృఢమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి

**ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు పిలుపు**

**హైదరాబాద్ ఆగస్ట్ 15,** నారాయణగూడలోని భవన్ న్యూ సైన్స్ కళాశాల, 15 ఆగస్టు 2026న భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని , దేశభక్తి మరియు ఉత్సాహంతో జరుపుకుంది. జాతీయ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమయ్యాయి, అనంతరం జాతీయ గీతాలాపన జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తమ ధైర్యం, త్యాగం మరియు అచంచలమైన నిబద్ధతతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు. తన ప్రసంగంలో ప్రిన్సిపాల్ పి. కృష్ణారావు, "నిజమైన స్వేచ్ఛ బాధ్యతతో వస్తుంది" అని నొక్కిచెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం విద్యార్థులు దృఢమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, దేశ విలువలను నిలబెట్టాలని, క్రమశిక్షణను పాటించాలని మరియు అంకితభావంతో, పనిచేయాలని ఆయన కోరారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారి, దేశ ప్రగతి మరియు శ్రేయస్సుకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి చైర్మన్, కార్యదర్శి ఒ కరస్పాండెంట్ అయిన




డాక్టర్ జైకిషన్ ముఖ్య అతిథిగా హాజరై, కళాశాల విద్యార్థులందరికీ తన హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, విద్య, శీలం, నవకల్పన మరియు సమాజ సేవ ద్వారా దేశాన్ని బలోపేతం చేయడంలో యువతరం బాధ్యతను ఆయన నొక్కి చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాల వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, ప్రతిభ మరియు పట్టుదలను ప్రదర్శిస్తూ వివిధ ఈవెంట్లలో రాణించారు. కబడ్డీ, ఖో–ఖో మరియు తాడు లాగుడు వంటి బహిరంగ సామూహిక ఈవెంట్లలో ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు బలమైన పోటీతత్వం కనిపించాయి. క్యారమ్ మరియు చెస్ వంటి ఇండోర్ ఆటలు విద్యార్థులకు వారి ఏకాగ్రత మరియు వ్యూహాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించాయి. యోగాసనాలు మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు వేడుకలకు రంగును మరియు సాంస్కృతిక వైభవాన్ని జోడించాయి. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు విజయాలు సంపూర్ణ అభివృద్ధి, శ్రేష్ఠత మరియు మొత్తం వ్యక్తిత్వ నిర్మాణం పట్ల కళాశాల నిబద్ధతను ప్రతిబింబించాయి. విజేతల అద్భుతమైన ప్రదర్శనలకు గుర్తింపుగా వారికి బహుమతులు అందజేసి సత్కరించారు. ప్రిన్సిపాల్ విజేతలందరినీ అభినందించి, వారి శ్రేష్ఠత సాధనను కొనసాగించి, సంస్థకు మరిన్ని గొప్ప విజయాలు తీసుకురావాలని ప్రోత్సహించారు. దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ నిబద్ధత అనే శక్తివంతమైన స్ఫూర్తితో ఈ వేడుకలు ముగిశాయి. కళాశాల సమాజం "దేశమే ప్రథమం" అనే ఆదర్శాలకు మరియు దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడటానికి తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం ఆగస్ట్ 15( స్కై న్యూస్):** ఎందరో మహనీయుల త్యాగాలతో సిద్ధించిన దేశం నేడు కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం కొత్తగూడెం పట్టణంతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని 102 కేంద్రాల్లో జెండావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సిపిఐ కార్యాలయం, గ్రామ పంచాయతీ భవనాలు, కార్మిక అడ్డాలు, బస్తీ కూడళ్లలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆ ఫలాలు నేటికీ అట్టడుగు పేద వర్గాలకు అందకపోవడం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, విభజన విధానాల వల్ల దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు మరింత తీవ్రరూపం దాలుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ సంపద అంతా కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లో పోగుపడుతుంటే, శ్రమజీవులు, సామాన్య ప్రజలు మాత్రం నిత్యం



బతుకుపోరాటం చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను, ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల ఆశయాలైన సమసమాజ స్థాపన కోసం, పేదల హక్కుల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,



మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, నాయకులు ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, నామా కీర్తి, మంద నాగలక్ష్మి, పట్టణ నాయకులు కె ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం... రుద్రంపూర్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ బుంగ వెంకటరమణ

**కష్టమర్ల సౌకర్యార్థం రూ 26 వేల వాటర్ ప్లాంట్ వితరణ**

**చుంచు పల్లి ఆగస్టు 15 ( స్కై న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో, క్రీడల్లో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని రుద్రంపూర్ ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ బుంగ వెంకటరమణ అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి వసతి సరిగా లేకపోవడాన్ని గమనించిన వెంకటరమణ తన సొంత ఖర్చులతో రూ.26 వేల వ్యయంతో కమర్షియల్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుంగ వెంకటరమణ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం సామాజిక బాధ్యతగా భావించాను. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ సమయానికి పోషకాహారం తీసుకోవాలి. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరు అని సూచించారు. అలాగే విద్యార్థులకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ బుంగ వెంకటరమణ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సర్పంచ్ కేస్లీ హెచ్ఎం బాలాజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రోత్సహకాలతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 15( స్కై న్యూస్)** ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు సన్మాన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని వాటిలో విజయం సాధించేందుకు స్ఫూర్తితో విద్యను అభ్యసించి భవిష్యత్తులో విజయాలను సాధించాలని వివరించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని వివరించారు క్లాస్ మెంట్ క్లబ్ కూడా పేద విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను కల్పించడం మహనీయుల జీవిత చరిత్రను వివరించేలా పుస్తకాలు పంపిణీ చేయడం హర్షనీయం అని అన్నారు సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవలు అందించడం జరుగుతుందని ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతినిత్యం సామాజిక సేవా కార్యక్రమం పేరుతో సంవత్సరంలో 365 రోజులు వివిధ రూపాలలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లక్షలాది రూపాయల ను పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం అందించడం జరిగిందని అన్నారు దాతల సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని అన్నారు అనంతరం మండల స్థాయిలో విజయం సాధించిన 20 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్లు నిజాముద్దీన్ పడిగే శంకర్ క్లబ్ ప్రతినిధులు చంద్రమోహన్ చిగుళ్లపల్లి రమణ కుమార్ కోదండరాములు కృష్ణమోహన్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు




## రామవరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం ఆగస్ట్ 15( స్కై న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్ 15వ డివిజన్ రామవరం మెయిన్ సెంటర్లో గల బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద శనివారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగయ్య గడ్డలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అక్బర్, గొడ్ల శీను, వినయ్, మనోజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వతంత్ర వేడుకకు ముఖ్య అతిథులుగా మోరే పార్వతితో కలిసి హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బ్రిటిష్ నిరంకుశ పాలనను పారదోలడానికి ఎందరో స్వతంత్ర సమరయోధులు అమరులు అయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగాలు మరువలేనివని, వారి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని సూచించారు. దేశం పట్ల



గౌరవం, త్రివర్ణ పతాకం భక్తి భావం కలిగి ఉండి దేశ నిర్మాణంలో పౌరులు తమ వంతు పాత్ర పోషించాలని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామని, మరో రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



పార్టీ నాయకులు గడప రాజయ్య, కార్పొరేటర్ గోవాడ గుణ చరిత్, సునీత, ఖాజా, బాబు జానీ, షమ్మీ, సూరిబాబు, అనీఫ్, ఎండీ పాషా, ఖాజా భక్ష్, సుందర్ పాసి, పూర్ణ, మనోజ్, అక్బర్, గొడ్ల శీను, వేణు, టార్జాన్, లక్కినేని షణ్ముఖ, సోహెబ్, సమీర్, సిద్ధూ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిజినెస్

### నూతన చైర్మన్ కోసం టాటా ట్రస్ట్ ప్రయత్నాలు




**ముంబై, ఆగస్టు 13 :** టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో ఈ స్థానంలో నూతన వ్యక్తి కోసం టాటా ట్రస్ట్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. చంద్రశేఖరన్ పునర్నియామకానికి తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించకూడదన్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్టు సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ పేర్కొంది. ఆయన సారథ్యంలో టాటా గ్రూపునకు చెందిన అన్ని సంస్థలు రాణించాయని ఒక ప్రకటనలో వెల్లడించింది.

### మిధానీకి జీఈ ఏరోస్పేస్ ఎస్400



**మలక్‌పేట, ఆగస్టు 13 :** ప్రభుత్వరంగ సంస్థ మిధానీ మరో ఘనత సాధించింది. విస్తృత శ్రేణి రసాయన, యాంత్రిక, లోహ శాస్త్ర పరీక్షల కోజం జీఈ ఏరోస్పేస్ నుంచి స్వతంత్ర, అంతర్జాతీయ లోహ పదార్థ ప్రయోగశాల(ఎస్400) ఆమోదాన్ని పొందిన దేశంలో తొలి సంస్థ మిధానీ నిలిచిందని కంపెనీ ఫైనాన్స్ డైరెక్టర్ కే మధుబాల తెలిపారు. లోహ పదార్థాల పరీక్ష, అర్హతలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ప్రపంచ ప్రమాణాల పట్ల మా అచంచలమైన నిబద్ధతను ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ప్రతిబింబిస్తున్నదన్నారు. ఈ విజయం ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు విశ్వసనీయ భాగస్వామిగా మిధానీ స్థానాన్ని మరింత బలపర్చనున్నదన్నారు. అధునాతన పదార్థాల రంగంలో ఆత్మనిర్భరత దిశగా మరో ముందడుగుగా ఇది నిలువనున్నదని చెప్పారు. మాపై విశ్వాసం ఉంచి, సహకరించిన జీఈ ఏరోస్పేస్‌కు మిధానీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు. అంకితభావంతో పనిచేసి ఈ విజయాన్ని సాధ్యం చేసిన మా బృంద సభ్యుల నైపుణ్యం, నిబద్ధతకు అభినందనలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఈ ఏరోస్పేస్ ప్రతినిధి చంద్రశేఖర్ యవర్నసాగర్ జవాలే, మిధానీ ప్రొడక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ పీ బాబు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వాణిజ్యలోటు కలవరం

### జూలై నెలలో 31.98 బిలియన్ డాలర్లు
### ఆరు నెలల గరిష్ఠానికి చేరుకున్న లోటు




**న్యూఢిల్లీ :** దేశీయ ఎగుమతులు భారీగా పుంజుకుంటున్నాయి. గత నెలలో 44.24 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అయిన ఎగుమతులతో పోలిస్తే 19.6 శాతం చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో భారత్ 76.22 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 17.52 శాతం అధికమయ్యాయి. దీంతో వాణిజ్యలోటు (ఎగుమతులు–దిగుమతుల మధ్య వ్యత్యాసం) ఆరు నెలల గరిష్ఠ స్థాయిని తాకింది. గత నెలలో వాణిజ్యలోటు 31.98 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెట్రోలియం ఉత్పత్తులు అధికంగా దిగుమతి చేసుకోవడం వల్లనే వాణిజ్యలోటు పెరిగిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఒక జూలై నెలలోనే 18.31 బిలియన్ డాలర్ల విలువైన క్రూడాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకున్నది. కిందటేడాదితో పోలిస్తే ఇది 17.64 శాతం అధికం.

**పసిడి దిగుమతులు**

అతి విలువైన లోహాల దిగుమతులను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచడంతో వీటి దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. గత నెలలో పసిడి దిగుమతులు కేవలం 4.77 శాతం పెరిగి 4.16 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వెండి దిగుమతులు 66 శాతం తగ్గి 171.68 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మే 13 నుంచి అమల్లోకి వచ్చేలా ఈ రెండు లోహాలపై సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు గోల్డ్ దిగుమతులు 32.41 శాతం ఎగబాకి 15.17 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వెండి దిగుమతులు 50.81 శాతం తగ్గి 718.42 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దేశంలోకి వస్తున్న బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి అవుతున్నదని, అలాగే యూఏఈ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున వస్తున్నది. జూలై నెలలో స్విట్జర్లాండ్ నుంచి 2 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతి అయింది. చైనా తర్వాత అత్యధికంగా బంగారం వినియోగిస్తున్న భారత్‌లో ఆభరణాలకు ఎనలేని డిమాండ్ ఉన్నది.

**పశ్చిమాసియా దేశాలకు ఎగుమతుల్లో వృద్ధి**

పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం చూపలేదు. గత నెలలో పశ్చిమాసియా దేశాలకు భారత్ నుంచి 5.7 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అయిన ఎగుమతులతో పోలిస్తే ఇది 8.62 శాతం అధికం. ప్రధానంగా పెట్రోలియం, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 67 శాతం అధికమయ్యాయని రాజేశ్ అగర్వాల్ తెలిపారు. యూఏఈకి 10 శాతం పెరుగగా, సౌదీ అరేబియాకు 2.73 శాతం తగ్గాయి.

**క్రూడాయిల్ ధరలు పెరుగడం వల్లనే..**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. గత నెలలో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు 72 డాలర్ల నుంచి 95 డాలర్లకు చేరుకోవడంతో భారత్ అధికంగా చెల్లించాల్సి వచ్చింది. దీంతో వాణిజ్యలోటు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకోవడానికి యుద్ధమే కారణమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మొత్తం దిగుమతుల్లో క్రూడాయిల్ వాటా 24 శాతంగా ఉండటం ఇందుకు కారణం. ఇదే సమయంలో ఎగుమతులు కూడా భారీగా పుంజుకున్నాయి. జూన్ 2022 తర్వాత ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఎగుమతులు జరుగడం ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల్లో ఎగుమతులు 17 శాతం ఎగబాకి 173.78 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 19 శాతం అధికమై 292.38 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో వాణిజ్యలోటు 118.60 బిలియన్ డాలర్లు. ముడి పత్తి, పప్పుదినుసులు, ఎరువులు, బొగ్గు, కోక్, కెమికల్స్, ప్రాజెక్ట్ గూడ్స్, గోల్డ్, ఎలక్ట్రానిక్ వస్తువులను భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకున్నది. ఈ సందర్భంగా వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ మాట్లాడుతూ..పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, సముద్రపు ఉత్పత్తుల ఎగుమతులు పెరుగడం శుభసూచకమన్నారు.

### ఇండిగో ఇండిపెండెన్స్ డే ఆఫర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చింది. ఈ ఆఫర్ల కింద విమాన టికెట్లపై 20 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నది. ఈ నెల 16 లోపు దేశీయ, అంతర్జాతీయ రూట్లలో బుకింగ్ చేసుకున్న విమాన టికెట్ల బేస్ ధరపై మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు ఈ నెల 16 నుంచి అక్టోబర్ 31 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది. కస్టమర్ తన ప్రయాణానికి మూడు రోజుల ముందు 'ఇండిగో80' ప్రోమో కోడ్‌తో బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను కంపెనీ వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్, ఎంపిక చేసిన ట్రావెల్ పార్ట్‌నర్లలో బుకింగ్ చేసుకోవచ్చును.




# బ్రెజిల్ మ్యాచ్ కోసం..
# ఫిఫా ఆసియన్ కప్ నుంచి తప్పుకున్న భారత్

**ఢిల్లీ :** ఈ ఏడాది అక్టోబర్‌లో బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేందుకు వేయి కండ్లతో ఎదురుచూస్తున్న భారత్.. అరంగేట్ర ఫిఫా ఆసియన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఆసియన్ నేషన్స్) కప్ నుంచి వైదొలిగింది. దక్షిణాసియా దేశాల కోసం ఫిఫా తీసుకొచ్చిన ఈ టోర్నీలో ఆడేందుకు తొలుత ఆమోదం తెలిపిన భారత్.. తర్వాత బ్రెజిల్ మ్యాచ్‌తో షెడ్యూల్ క్లాష్ కారణంగా తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. ఫిఫా ఆసియన్ కప్ సెప్టెంబర్ 21న మొదలై అక్టోబర్ 4తో ముగియనుండగా భారత్, బ్రెజిల్ మ్యాచ్ అక్టోబర్ 3న జరగాల్సి ఉంది. టోర్నీ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఏఐఎఫ్ఎఫ్ జనరల్ సెక్రటరీ ఎం. సత్యనారాయణ స్పందిస్తూ.. 'అవును. మేం ఆసియన్ కప్ నుంచి వైదొలిగాం.




షెడ్యూలే ఇందుకు ప్రధాన కారణం. ఏకకాలంలో రెండు మ్యాచ్‌లను ఆడటం కష్టం. ఆసియన్ కప్ ఫైనల్ అక్టోబర్ 4న జరుగుతుంది. కానీ మాకు బ్రెజిల్‌తో అక్టోబర్ 3న మ్యాచ్ ఉంది. బ్రెజిల్‌తో పోరు మాకు అతిపెద్ద అవకాశం. ఆసియన్ కప్‌లో ఉన్న దేశాలతో (సింగపూర్, మలేషియా, ఇండోనేషియా) మేం గతంలో చాలా మ్యాచ్‌లు ఆడాం. భవిష్యత్‌లోనూ ఆడతాం. కానీ బ్రెజిల్‌తో మ్యాచ్ ఆడే అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. ప్రపంచంలో ఐదో ర్యాంకులో ఉన్న బ్రెజిల్.. 138వ ర్యాంకు కల్గిన మాతో ఆడేందుకు వస్తుండటం మాకు అతిపెద్ద విషయం. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ అవకాశాన్ని మేం కోల్పోదలుచుకోలేదు' అని తెలిపాడు.

### ముప్పంతా ఆ ఇద్దరితోనే..
### ప్రభాత్, మెండిస్‌తో భారత్‌కు తిప్పలు

**ఈ స్పిన్ ద్వయానికి గాలెలో తిరుగులేని రికార్డు**

**గాలె :** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తు రేసులో నిలవాలంటే ఇకనుంచి ప్రతి మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో రెండు టెస్టులు ఆడేందుకు శ్రీలంక పర్యటనకు వెళ్లిన భారత జట్టు శనివారం నుంచి ఆతిథ్య జట్టుతో స్పిన్ సమరానికి సిద్ధమవుతున్నది. టీమిండియాతో పోలిస్తే పేపర్‌పై లంక జట్టు బలహీనంగా కనిపిస్తున్నప్పటికీ సొంతగడ్డపై లంకేయులు సింహాల్లా గర్జించగలరు. ఏండ్లుగా తమ అమ్ములపొదిలో దాగిన స్పిన్ అస్త్రంతోనే గిల్ సేనను బోల్తా కొట్టించేందుకు ఆ జట్టు ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా పర్యాటక జట్టుకు లంక స్పిన్ ద్వయం ప్రభాత్ జయసూర్య, రమేశ్ మెండిస్ నుంచి ముప్పు పొంచి ఉంది. మొదటి టెస్టుకు ఆతిథ్యమివ్వనున్న గాలెలో ఈ ఇద్దరికీ తిరుగులేని రికార్డు ఉంది. ప్రత్యర్థి ఎంత మేటి బ్యాటర్ అయినా గాలెలో వీరి ఉచ్చులో చిక్కుకుని బయటపడటం అంత సులభమేమీ కాదన్నది గణాంకాలు చెబుతున్న కఠిన వాస్తవం.

**కింగ్స్ ఆఫ్ గాలె..**

క్రికెట్‌లో కొంతమంది ఆటగాళ్లకు ఎంతో ఇష్టమైన, తాము అత్యుత్తమ ప్రదర్శన నమోదుచేసే స్టేడియాలు కొన్ని ఉంటాయి. మిగతా వేదికల కంటే అక్కడ వారు మరింత మెరుగ్గా రాణించగలరు. సచిన్‌కు వాంఖడే, కోహ్లీకి అడిలైడ్ (ఆస్ట్రేలియా), దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌కు కొలంబో మాదిరిగా ప్రస్తుత లంక జట్టులో ఉన్న జయసూర్య, మెండిస్‌కు గాలె వెరీ వెరీ స్పెషల్. ఈ ఇద్దరూ కలిసి ఇక్కడ 23 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 145 వికెట్లు పడగొట్టారంటే అక్కడ వీరి ఆధిపత్యం ఏ రేంజ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. లెఫ్మార్మ్ స్పిన్నర్ జయసూర్య 11 టెస్టుల్లోనే 81 వికెట్లు తీస్తే ఆఫ్ స్పిన్నర్ మెండిస్ 12 మ్యాచుల్లో 64 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఇద్దరినీ నిలువరించడం భారత బ్యాటర్లకు శక్తికి మించిన పనే. గాలి అధికంగా వీచే గాలెలో దానిని సద్వినియోగం చేసుకుని




ఫ్లైటెడ్ డెలివరీలతో బ్యాటర్లను బుట్టలో వేసుకోవడంలో ప్రభాత్ సిద్ధహస్తుడు. జట్టు సహచరులు 'కింగ్ ఆఫ్ గాలె'గా పిలుచుకునే అతడి స్పిన్ తంత్రాన్ని ఛేదించి పరుగులు రాబట్టాలంటే గిల్ అండ్ కో. చెమటోడ్చాల్సిందే.

**ఆ మచ్చను తుడిచేస్తారా?**

ఒకప్పుడు భారత బ్యాటర్లు స్పిన్ ఆడటంలో ఆరితేరినవారు. స్వదేశంలో స్పిన్‌తోనే ప్రత్యర్థిని దెబ్బకొట్టి ఆ తర్వాత అపోజిషన్ బౌలర్ల (ముఖ్యంగా స్పిన్నర్ల)ను చీల్చిచెండాడటంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉండేది. షేన్ వార్న్, మురళీధరన్ వంటి దిగ్గజ స్పిన్నర్లను ద్రావిడ్, సచిన్, లక్ష్మణ్, సెహ్వాగ్ వంటి బ్యాటర్లు నిలువరించి సెంచరీల మీద సెంచరీలు కొట్టారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నం. సొంతగడ్డపై 2024లో న్యూజిలాండ్ కొట్టిన చావుదెబ్బ నుంచి తేరుకోకముందే నిరుడు దక్షిణాఫ్రికా సైతం భారత్‌ను వైట్‌వాష్ చేయడం జట్టుకు కోలుకోలేని దెబ్బ. కివీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్లు అజాజ్ పటేల్, మిచెల్ శాంట్నర్ నాటి రోహిత్ సేనకు చుక్కలు చూపిస్తే 2025లో సౌతాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సిమోన్ హర్మర్ దెబ్బకు ఆకాశంలో విహరించిన టీమిండియాను అమాంతం నేలకు దించాడు. ఇక ఇప్పుడు ప్రభాత్ కూడా లెఫ్మార్మ్ స్పిన్నరే. భారత బ్యాటర్ల బలహీనతే అతడి బలం. అతడికి తోడు రమేశ్ కూడా మరో ఎండ్‌లో దాడి చేయనుండటంతో రెండువైపులా భారత్‌కు ముప్పు తప్పదు. ప్రస్తుతం ఉన్న జట్టులో కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు తప్ప మిగిలిన బ్యాటర్లను ఇక్కడ ఆడిన అనుభవం లేకపోవడం భారత్‌కు ప్రతికూలాంశం. కానీ ఈ స్పిన్ ద్వయం నుంచి ఎదురయ్యే ముప్పును దాటితేనే సిరీస్‌లో భారత విజయావకాశాలు మెరుగుపడతాయి. మరి గిల్ సేన ఏం చేస్తుందనేది ఆసక్తికరం.

## స్పోర్ట్స్

### కంగారూలకు ఝలక్..
### తొలి ఇన్నింగ్స్‌లో 198 ఆలౌట్

**హసన్‌కు ఆరు వికెట్లు**




**డార్విన్ :** 'ఈ టెస్టు మూడు రోజుల్లోనే ముగుస్తుందా? లేక ఐదు రోజులు సాగుతుందా?' ఆస్ట్రేలియాలో టెస్టు మ్యాచ్ ఆడేందుకు వచ్చిన బంగ్లాదేశ్ సారథి నజ్ముల్ హోసేన్‌కు ఫస్ట్ టెస్టు ప్రారంభానికి ముందు విలేకరుల నుంచి ఎదురైన ప్రశ్న ఇది. కట్ చేస్తే.. డార్విన్ వేదికగా గురువారం ఆరంభమైన ఫస్ట్ టెస్టులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాకు బంగ్లా పేసర్లు ఊహించని షాకిచ్చారు. పిచ్‌పై ఉన్న పచ్చిక, స్థానిక వాతావరణ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంతితో చెలరేగి కంగారూలను 198 రన్స్‌కే కుప్పకూల్చారు. యువ పేసర్ హసన్ మహ్మూద్ (6/55) కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన నమోదుచేయగా ఎబాదత్ (2/39), టస్కిన్ అహ్మద్ (2/55) తలా రెండు వికెట్లు పడగొట్టారు. స్టీవ్ స్మిత్ (109 బంతుల్లో 71) టాప్ స్కోరర్. ఆసీస్ టాపార్డర్‌లో ట్రావిస్ హెడ్ (22), వెదరాల్డ్ (23), కామెరూన్ గ్రీన్ (13), మార్నస్ లబూషేన్ (1) బంగ్లా పేసర్ల ధాటికి తేలిపోయారు. లంచ్ విరామానికే 74/4తో నిలిచిన ఆతిథ్య జట్టును స్మిత్, క్యారీ (19) నిలబెట్టే యత్నం చేశారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 56 రన్స్ జోడించి ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించే పనిలో ఉండగా ఎబాదత్.. క్యారీని పెవిలియన్‌కు పంపి కంగారూలకు కళ్లెం వేశాడు. ఆ తర్వాత వచ్చిన లోయరార్డర్ కూడా చేతులెత్తేసింది. కాగా బంగ్లాదేశ్‌తో టెస్టుల్లో ఆస్ట్రేలియాకు ఇదే అత్యల్ప స్కోరు. గతంలో మీర్పూర్ (2017లో) టెస్టులో 217 రన్స్ చేయడమే ఇప్పటిదాకా అత్యల్పం. ఆసీస్‌ను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసిన బంగ్లా.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి నిలకడగా ఆడుతున్నది. ఆసీస్ బ్యాటర్లు విఫలమైన పిచ్‌పై తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు ఒక వికెట్ నష్టానికి 96 రన్స్ చేసింది. తాంజిద్ (32 బ్యాటింగ్ ), మోమినుల్ (35 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.




# బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫైట్

**ఇండిపెండెన్స్ డే కానుకగా ఒకే రోజు థియేటర్లలోకి ఏడు చిత్రాలు!**

ఇండిపెండెన్స్ డే లాంగ్ వీకెండ్ సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకునేందుకు టాలీవుడ్‌లో ఎన్నడూ లేని విధంగా భారీ పోటీ నెలకొంది. బాక్సాఫీస్ రేసులో నిలిచేందుకు పెద్ద సినిమాల నుంచి చిన్న చిత్రాల వరకు ఏకంగా 7 సినిమాలు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఒకే తేదీని టార్గెట్ చేస్తూ ఇన్ని సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కేటాయింపు, అడ్వాన్స్ బుకింగ్స్ మరియు కలెక్షన్ల పరంగా తీవ్రమైన పోటీ తలెత్తింది. ఇక ఇందులో తెలుగులోనే 5 సినిమాలు రాబోతుండగా హిందీ నుంచి రెండు సినిమాలు విడుదల కాబోతున్నాయి.

**విశ్వనాథ్ అండ్ సన్స్ :** తమిళ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం విశ్వనాథ్ అండ్ సన్స్. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మమిత బైజు కథానాయికగా నటిస్తుండగా రాధిక శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ చిత్రంపై అటు తమిళంతో పాటు ఇటు తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే కరుప్పు సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న సూర్య ఈ సినిమాతో మరో హిట్టు కొడతాడని అభిమానులు అంచనాలు వేస్తున్నారు.

**అగథ :** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రాబోతున్న చిత్రం ఇది. మిస్టిక్ హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ అంటూ రాబోతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమాపై కూడా టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

**మకుటం :** కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తొలిసారిగా మెగాఫోన్ పట్టి తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'మకుటం'. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 99వ ప్రాజెక్ట్‌గా ఇది వస్తోంది. ఇందులో విశాల్ భిన్నమైన మూడు పాత్రల్లో విశ్వరూపం చూపించనున్నారు. విశాల్, అంజలి కాంబినేషన్‌కు ఉండే క్రేజ్ ఈ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

**పల్లాబురుసు :** గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో సాగే ఒక సరికొత్త ఫ్యామిలీ కామెడీ-డ్రామా చిత్రం ఇది. సాధారణమైన ఒక వృద్ధ తండ్రి తన కొడుకుపై పోలీస్ స్టేషన్‌లో చిన్న కారణం (టూత్‌బ్రష్ కొనివ్వలేదని) నిమిత్తం కంప్లైంట్ ఇవ్వడం వంటి విభిన్నమైన పాయింట్‌తో ఈ కథ నడుస్తుంది. తండ్రీకొడుకుల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాలు, అహం, మారుతున్న సామాజిక విలువలను కళ్లకు కట్టేలా ఈ చిత్రాన్ని దర్శకుడు ఎమోషనల్ అండ్ ఎంటర్‌టైనింగ్ వేలో తెరకెక్కించారు. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ & ఎపిక్ స్టూడియోస్ నిర్మించాయి.

హుషార్ పిట్టలు : వాసవి గణేషన్, అన్ష్, సునితా మనోహర్, అంజి వల్లుమన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు భిక్షు దర్శకత్వం వహించాడు. పూర్తిగా యూత్‌ఫుల్, లవ్ మరియు ఫ్రెండ్‌షిప్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో రూపొందిన చిత్రం ఇది. నేటి యువత ఆలోచనలు, వారి జీవితంలోని సరదా క్షణాలు, ప్రేమ మరియు అనుబంధాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. బాక్సాఫీస్ వద్ద కాలేజ్ గోయర్స్ మరియు యూత్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమా రూపొందింది.

**ఆవారాపన్ 2 :** ఇమ్రాన్ హష్మీ, దిశా పటాని, షబానా అజ్మీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సంచలన విజయం సాధించిన 'ఆవారాపన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న క్రేజీ యాక్షన్ ఎమోషనల్ డ్రామా ఇది. 'శివమ్' పాత్ర మరోసారి క్రైమ్ ప్రపంచంలోకి అడుగుపెట్టి, ప్రేమ, ప్రతీకారం, త్యాగం మరియు విముక్తి కోసం సాగించే అన్వేషణ దీని ప్రధాన కథాంశం.






# మహాదేవిగా మారడానికి చాలా కష్టపడ్డాను

'ఇందులో నా పాత్ర పేరు మహాదేవి. దేవుని అనుగ్రహంతో పుట్టే పాత్ర అది. నా ప్రిన్సిపల్స్ పక్కన పెట్టి మహాదేవిగా మారడానికి చాలా కష్టపడ్డాను. బుద్ధిజం పుస్తకాల్ని చదివాను' అన్నారు నటి కామాక్షి భాస్కర్ల. ఆమె ప్రధానపాత్ర పోషించిన చిత్రం 'అగథ'. శ్రవణ్‌రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్ కీలక పాత్రధారులు. ఎమ్మెస్ రాజు దర్శకుడు. ఈ నెల 14న విడుదల కానున్నది. గురువారం హైదరాబాద్‌లో కామాక్షి భాస్కర్ల విలేకరులతో ముచ్చటించింది. 'ఎమ్మెస్ రాజుగారి సినిమా అనగానే కథ కూడా వినకుండా ఒకే చెప్పాను. కానీ ఎమ్మెస్ రాజుగారు కూర్చోబెట్టి కథ చెప్పి, నాపాత్రను వివరించారు. నిజంగా కథ, నా పాత్ర మనస్ఫూర్తిగా నచ్చాయి. ఇది కేవలం హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. డివైన్ మూమెంట్స్ కూడా ఇందులో బలంగా ఉంటాయి. టెక్నికల్‌గా కూడా సినిమా అద్భుతంగా ఉంటుంది' అని తెలిపింది కామాక్షి భాస్కర్ల.

# యువతలో మార్పు తెస్తుంది



అన్ష్, వాసవి గణేషన్ జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషార్ పిట్టలు'. భిక్షు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రుద్రకాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించారు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది ప్రీమియర్‌షోస్‌కి కూడా మంచి రెస్పాన్స్ వస్తున్నది. వినోదంతో పాటు హృదయాన్ని కదిలించే భావోద్వేగాలున్న కథ ఇది. చరణ్ అర్జున్ మ్యూజిక్ ప్రత్యేకాకర్షణగా నిలుస్తుంది' అన్నారు. నేటి యువతకు చక్కటి సందేశాన్ని అందించే చిత్రమిదని, హిట్ పక్కా అని హీరో అన్ష్ నమ్మకం వ్యక్తం చేశారు. ఒక జనరేషన్‌లో మార్పుతెచ్చే సినిమా ఇదని కథానాయిక వాసవి గణేషన్ చెప్పింది. ఈ చిత్రానికి కెమెరా: రుద్రసాయి, సంగీతం: చరణ్‌అర్జున్, దర్శకత్వం: భిక్షు.

# విషపూరిత బంధాన్ని తెంచుకున్నా



వ్యక్తిగత విషయాలను ఎక్కువశాతం చాలామంది గోప్యంగానే ఉంచుతారు. బహిర్గతం చేసుకోరు. కానీ అందుకు భిన్నమైన వ్యక్తిత్వం నటి అనుపమ పరమేశ్వరన్‌ది. తన అనుభవాలు ఇతరులకు హెచ్చరికలా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నిర్మొహమాటంగా మనసును ఆవిష్కరించారామె. 'ప్రేమ పేరుతో ఓ వ్యక్తి కొన్నేళ్ల క్రితం నా జీవితంలోకి వచ్చాడు. పరిచయమైన మూడు నెలలకే నిశ్చితార్థం, వివాహం అంటూ బలవంతపెట్టడం మొదలుపెట్టాడు. ఆ తొందరపాటులో ప్రేమకంటే నన్ను నియంత్రించాలనే ఆత్రమే ఎక్కువ కనిపించేది. నేను ధరించే దుస్తులు, సోషల్ మీడియాలో నేను పెట్టే పోస్టులు, చివరికి నేను ఎంచుకునే సినిమాల విషయంలో కూడా ఆంక్షలు విధించడం మొదలుపెట్టాడు. అసలు నటనకే నన్ను దూరం చేయాలని చూశాడు. దాంతో స్వేచ్ఛకు దూరమై మానసికంగా నలిగిపోయాను. కేరవాన్‌లో ఒంటరిగా కూర్చొని ఏడ్చేదాన్ని. ఒక్కోసారి అతని ప్రవర్తన భయం కలిగించేది. ఈ ఆందోళన వల్ల బరువు తగ్గిపోయాను. నా కెరీర్‌లోనే అతి పెద్ద విజయమైన 'డ్రాగన్' సినిమా ప్రమోషన్స్‌కి నేను హాజరు కాకపోవడానికి కారణం కూడా అతనే. అందుకే ఆ విషపూరిత బంధాన్ని అతికష్టం మీద తెంచుకున్నా. ప్రస్తుతం ఆ మానసిక గాయం నుంచి కోలుకునే పనిలో ఉన్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది అనుపమ. అయితే ఆ వ్యక్తి ఎవరో మాత్రం ఆమె వెల్లడించలేదు. అగ్రహీరో విక్రమ్ తనయుడు ధృవ్‌తో ఆమె కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నట్టు వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఇంటర్వ్యూలో అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

వార్తాతరంగాలు
ఆదివారం 16 ఆగస్టు 2026

## త్యాగధనుల ఆశయ సాధనే

# మన ముందున్న కర్తవ్యం

**సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రజల్లో చైతన్యం అవసరం**

**మహబూబ్‌నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 15: (స్కైన్యూస్ )**అమరుల త్యాగాలు, వారి ఆశయాలకు అనుగుణంగా ముందడుగు వేసినప్పుడే వారికి ఘన నివాళి అర్పించినట్లవుతుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరేడ్‌లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయులు దేశం కోసం పోరాడారని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కూడా ఎందరో బలిదానాలు చేశారని, సబ్బండ వర్గాలు ఉద్యమించాయని గుర్తుచేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



**సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి**

స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా సమాజంలో ఇంకా కొన్ని సాంఘిక దురాచారాలు, సామాజిక రుగ్మతలు వేళ్లూనుకుని ఉండటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతలో కొందరు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సమాజంలో నేరాలు, ఘోరాలు, దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య భారతం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వంటి ఎన్నో కలలను సాకారం చేసుకున్నామని, అయితే ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం..**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి జూపల్లి వివరించారు. పాలమూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అంతకుముందు నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఖ



మహబూబ్ నగర్, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,అదనపు కలెక్టర్ లు మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు మహబూబ్ నగర్ డి.పి.ఆర్. ఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జి .కృష్ణయ్య కు మంత్రి జూపల్లి ప్రశంసా పత్రం అందచేశారు.

## సీఎంఆర్ స్కూల్ మెద్చల్‌లో ఘనంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం ఇన్వెస్టిచర్ వేడుకలు

**హైదరాబాద్ ఆగస్టు 15 (స్కైన్యూస్ ):** సీఎంఆర్ స్కూల్, మేడ్చల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహం, గర్వభావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. లక్ష్మీకాంతన్ ఐఏఎస్‌లి హాజరయ్యారు. సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీమతి చ. సౌజన్య రెడ్డితో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకలో దేశభక్తి స్ఫూర్తిని విద్యార్థి నాయకత్వంతో మేళవిస్తూ, స్వేచ్ఛ, బాధ్యత, క్రమశిక్షణ, సేవ వంటి విలువల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఇన్వెస్టిచర్ వేడుకలో నూతనంగా నియమితులైన విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. నాయకత్వం అంటే కేవలం పదవిని చేపట్టడం మాత్రమే కాదని, ఇతరులకు సేవ చేయడం, ఆదర్శంగా నిలవడం, నిజాయితీ బాధ్యతతో వ్యవహరించడం అని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్



మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే విద్యార్థులు బాధ్యతాయుతమైన, నిజాయితీగల, క్రమశిక్షణ కలిగిన, మానవతా విలువలు గల పౌరులుగా ఎదగాలని సూచించారు. ముఖ్య అతిథి , పాఠశాల



యాజమాన్యం హాజరు కావడం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. దేశభక్తి, నాయకత్వం, సేవాభావం, ప్రతిభకు కట్టుబడి ఉండాలనే నూతన సంకల్పంతో వేడుకలు ముగిశాయి.

## స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ఆకట్టుకునే ప్రదర్శన

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 15 (స్కై న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో పాల్గొని ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకున్నారు. పంద్రాగస్టును పురస్కరించుకొని పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా "మేరా భారత్ మహాన్" అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ వీధుల్లో ముందుకు సాగారు. రహదారులపై కనిపించిన చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, దేశభక్తుల వేషధారణలో ఉన్న





బాలబాలికలను అభినందించారు. వారికి చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. స్కూల్ బస్సులను సైతం ఆపి అందులోని విద్యార్థులతో ముచ్చటించి వారిలో దేశభక్తి స్ఫూర్తిని నింపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. దేశభక్తి, ప్రజాసేవ, సమాజ శ్రేయస్సు పట్ల తనకున్న నిబద్ధతను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలకు స్వచ్ఛందంగా సహకరిస్తున్న వీర్లపల్లి శంకర్, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ తన ప్రత్యేకతను చాటుకున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఆయన పాల్గొన్న ర్యాలీతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

## రైజింగ్-2047 లక్ష్యంతో

# అగ్రగామిగా తెలంగాణ

**పేట జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత.**

**మంత్రి వాకిటి శ్రీహరి**

**నారాయణపేట ఆగస్టు 15: (స్కైన్యూస్)** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచస్థాయిలో అగ్రస్థా నంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో ముందుకు సాగుతోందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య, క్రీడలు యువజన సర్వీ సుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. పేదల సంక్షేమం, సమగ్ర విధానాల రూపకల్పన, ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలనకు ఈ విజన్‌లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పా టుచేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్వో రాజేశ్వరి, శిక్షణ కలెక్టర్ ఫణి కుమార్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్క రించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. కార్యక్రమం లో భాగంగా పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నారాయణ పేట,మక్తల్ గురుకుల, కస్తూర్బా పాఠశా లలకు చెందిన విద్యార్థిను లు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. అనంత రం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్, గ్రీన్ ఎనర్జీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇండస్ట్రి యల్, టూరిజం పాలసీ లను ప్రభుత్వం రూపొం దించి అమలు చేస్తోంద న్నారు. ఈ విజన్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నాయి. మహిళా సంఘాల ద్వారా బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, మిల్క్ పార్లర్లు తదితర ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు



చేస్తోంది. రైతు భరోసా పథకం కింద నారాయణపేట జిల్లాలో వానాకాలం 2026--27కు 1,82,031 మంది రైతులకు రూ.259 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు.రైతు బీమా పథకం కింద 2025--26లో మరణించిన 618 మంది రైతుల కుటుంబాలకు రూ.30.90 కోట్లు అందించారు. వానాకాలం పంటల కోసం జిల్లాలో 18,251.94 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచారు. ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తున్నారు. నారాయణపేట జిల్లాలో 6,526 ఇళ్లు మంజూరు కాగా, 5,803 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. 3,623 ఇళ్లు పూర్తయ్యాయి. ఇప్పటివరకు రూ.130 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రయోజనం**

మహాలక్ష్మి పథకం ద్వారా నారాయణపేట, కోస్గి ఆర్టీసీ డిపోల పరిధిలో ఇప్పటివరకు 2.91 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుని సుమారు రూ.110.13 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు.మహిళా శక్తి పథకం క6364 ిందా దామరగిద్ద, కోస్గి, మక్తల్, నర్వ రూట్లకు స్వయం సహాయక సంఘాలకు 4 బస్సులు మంజూరు చేశారు.

ఉచిత విద్యుత్‌తో వేలాది కుటుంబాలకు ఊరట గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. జిల్లాలోని 1,29,009 గృహ సర్వీసుల్లో 82,876 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు రూ.11.47 కోట్ల సబ్సిడీ అందింది.

**మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం**



నారాయణపేట పట్టణంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ.1.30 కోట్లతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మహిళలే విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు రూ.12.93 లక్షల లాభం ఆర్జించారు.మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 15,273 మంది విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించారు. క్యాంటీన్లు, మిల్క్ పార్లర్లు, పాడి పశువుల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

**ఉపాధి హామీ, ఆసరా ద్వారా అండ**

జిల్లాలో 1,08,011 జాబ్ కార్డులు ఉన్నాయి. 2025--26లో 55,086 మంది కూలీలకు రూ.45.04 కోట్లకు పైగా ఉపాధి కల్పించారు. ఆసరా పింఛన్ల ద్వారా 72,213 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.18.06 కోట్లు పంపిణీ చేస్తున్నారు.సాగునీటి ప్రాజెక్టుకు రూ.4,725 కోట్ల పరిపాలనా అనుమతి మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.4,725 కోట్ల అంచనా వ్యయంతో ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించే ప్రకారం ఇప్పటివరకు 3,112 మంది రైతులకు రూ.366.95 కోట్లు పంపిణీ చేశారు.

**విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు**

జిల్లాలో 469 ప్రభుత్వ పాఠశాలల్లో 54,680 మంది విద్యార్థులు, 11 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో 4,063 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, గుడ్లు, రాగిజావ అందిస్తున్నారు.

## ప్రిన్సిపల్ నాగేంద్రమ్మకు

# ప్రతిష్టాత్మక అవార్డు..

**కలెక్టర్, ప్రభుత్వ విప్ చేతుల మీదుగా సన్మానం!**

**మహబూబాబాద్:ఆగస్టు 15(స్కైన్యూస్ )**జిల్లా కేంద్రంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుఖభోగి నాగేంద్రమ్మకు విశిష్ట పురస్కారానికి ఎంపికయ్యారు. గత సంవత్సరం కళాశాలలో ఇంటర్మీడియట్ 100% రిజల్ట్ సాధించి, మరియు ఒక విద్యార్థినికి ఐఐటి ఖరగ్పూర్ సీటు మరియు పలువురు విద్యార్థులకు ఎంసెట్ , నీట్ ,వచ్చేలా కృషి చేసిన ప్రిన్సిపల్. మరియు వసతి గృహంలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ, వారి విద్య మరియు సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు గాను ఆమెకు ఈ గుర్తింపు దక్కింది.?80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను



పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకల్లో, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్, స్నేహ శబరీష, ్రా శబరిష్ ,మరియు స్థానిక మీూా మురళీ నాయక్ గారు ఈ ప్రతిష్టాత్మక అవార్డును నాగేంద్రమ్మకు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కు ఈ అవార్డు రావడం పట్ల కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.?విధి నిర్వహణలో నిబద్ధత చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు మరియు శుభాకాంక్షలు! తెలిపారుఖ

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137